

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 6 | నవంబర్ | 2025 | పేజీలు : 20

## దేదీప్యమానం కోట గుళ్ళ

# దీపోత్సవం

**శివ నామస్మరణతో మార్మోగిన గణపేశ్వరాలయం**

**ఉదయం నుండి కొనసాగిన భక్తుల రద్దీ**


**స్వామి వారికి పంచామృతాలతో రుద్రాభిషేకం**



గణపురం రూరల్, నవంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: కార్తీక పౌర్ణమి పర్వదినాన దీపోత్సవంతో కోట గుళ్ళు దేదీప్యమానంగా భక్తులకు దర్శమిచ్చాయి. గణపేశ్వరాలయం కోట గుళ్ళు వేయి వెలుగుల కాంతులతో భక్తుల్లో భక్తి భావం నింపాయి మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయంలో మిగతా 2లో..

## నేడు ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ప్రారంభం

2 లో









## ఆధ్యాత్మిక ఆరాధనతో బుగులోని జాతర



**భక్తిశ్రద్ధలతో దర్శనం, నిత్యపూజలు, వాహనాల ఊరేగింపు**

**గండదీపం వెలుగుల్లో విరాజిల్లిన జాతర పరిసరాలు... బ్రహ్మోత్సవాల్లో ఉట్టిపడిన కార్తీక పౌర్ణమి శోభ**

**దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎస్సార్, శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ**

**దైవదర్శనానికి కిటకిటలాడిన భక్తజనులు**


5 లో

**పంచాయతీ ఈవో వేధింపులు భరించలేక గ్రామపంచాయతీ సిబ్బంది**

## ఆత్మహత్యాయత్నం

**తన చావుకు పంచాయతీ ఈవో కారణమంటూ డిపిఓ కు లేఖ**

**పంచాయతీ కార్యాలయంలోని గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం**





2 లో

## పంచాయతీ ఈవో వేధింపులు భరించలేక గ్రామపంచాయతీ సిబ్బంది ఆత్మహత్యాయత్నం

గోవిందరావుపేట, నవంబర్ 5 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా గోవిందరావుపేట పంచాయతీ కార్యదర్శి వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్టు డిపిఓ కు లేఖ రాసి పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఉదయం పంచాయతీ సిబ్బంది చిలుక వెంకన్న ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత కొంతకాలంగా పలు సందర్భాలలో పంచాయతీ ఈవో తనను డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడని తాను ఇవ్వకపోవడంతో మనసులో పెట్టుకొని సహచర సిబ్బంది ముందు తిడుతున్నాడని లేఖలో పేర్కొన్నారు. అవమానభారంతో ఆత్మహత్య చేసుకుంటున్నానని, తన ఆత్మహత్యకు పంచాయతీ ఈవో కారణమంటూ గ్రామపంచాయతీ కార్యాలయంలోని బుధవారం ఉదయం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడ. విషయం తెలుసుకున్న సహచర సిబ్బంది అత్యవసర చికిత్స నిమిత్తం ఎంజీఎం కు తరలించి చికిత్స చేస్తున్నారు. వెంకన్న ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉన్నట్టు తెలిసింది. కాగా సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని డి ఎల్ పి ఓ జె శ్రీధర్ రావు సూర్యప్రతినిధికి తెలిపారు.

## నేడు ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ప్రారంభం

వరంగల్ టౌన్ , నవంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ను చారిత్రక నగరం అయిన వరంగల్ లో నెలకొల్పారు.వరంగల్ స్టేషన్ రోడ్ లోని సునిల్ థియేటర్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన ఈ ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ను గురువారం ప్రముఖ సినీ నటీ కుమారి శ్రీలీల ప్రారంభించనున్నట్లు షాపింగ్ మాల్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కానున్నట్లు వారు తెలిపారు.

## బ్రాస్లెట్ పోగొట్టుకున్న వారు హనుమకొండ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి

### ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్




హనుమకొండ, నవంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: గత నెల 30వ తేదీన వచ్చిన వరదల్లో అలంకార్ ప్రాంతంలో రవి అనే వ్యక్తి చేతి కి బంగారు బ్రాస్లెట్ దొరికినది అతను స్థానిక హనుమకొండ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ తెలిపారు. ఎవరైనా తమ బ్రాస్లెట్ ని పోగొట్టు కున్నట్టయితే హనుమకొండ పోలీస్ స్టేషన్ కి వచ్చి, సరైన ఆధారాలు చూపించి తీసుకువెళ్లాలని సిఐ తెలిపారు

# దేదీప్యమానం కోట గుళ్ళ దీపోత్సవం

### ఉసిరి మామిడి చెట్ల వద్ద దీపాలు వెలిగించిన మహిళలు

### భక్తులతో కిక్కిరిసిన ఆలయం

### పలువురు ప్రముఖుల ప్రత్యేక పూజలు

మొదటి పేజీ తరువాయి..

కార్తీక పౌర్ణమి దీపో త్సవం సందర్భంగా ఉదయం అర్చకులు గంగాధర్ , జూలపల్లి నాగరాజు లు మొదట గణపతి పూజ నిర్వహించారు. తెల్లవారు జామున కార్తిక దీపాలను వెలిగించి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తుల ధరలు వచ్చి స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవాన్ని పురస్క రించుకొని 21వేల దీపాలను వెలిగించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయం ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం






ఆలయ ఆవరణలోని ఉసిరి, మేడి, జమ్మి, మారేడు వృక్షాల వద్ద దీపాలు వెలిగించి ప్రసాదాలు సమర్పించారు. సాయంకాల సమయంలో 6 గంటలకు ఆలయంలో ఏర్పాటుచేసిన 21 వేల దీపాల ను వెలిగించి పాఠశాలల విద్యార్థినీలు, మ హిళల సహకారంతో దీపోత్సవ కార్యక్ర మాన్ని పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన 21 వేలదీపాలు వెలిగించడంతో ఆలయ ప్రాంగణం మొత్తం దీపాల కాంతులతో విరాజిల్లింది.

**ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖులు.**

గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు అనంతరం మహిళలకు వాయినాలు సమర్పించారు. భూపాలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ గౌడ్ ఎస్ఐ రేఖ అశోక్ లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. . దీపోత్సవ కార్యక్రమం సుమారు 5 గంటల పాటు కొనసాగింది.







# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచార జోరు

### ఇంటింటి ప్రచారంలో నాయిని, కావ్య, నవీన్ యాదవ్

హనుమకొండ, నవంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా బుధవారం బోరబండ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.





ఈ ప్రచార కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , ఉప ఎన్నికల ఇంచార్జ్గా వ్యవహరిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజ కవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శన చేస్తూ ప్రజలతో మమేకమై, కాంగ్రెస్ పార్టీ



ప్రభుత్వ పథకాలను వివరించారు. నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ప్రజలు ఐక్యంగా ఓటు వేసి నవీన్ యాదవ్ ను ఘన విజయం సాధింపజేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జనహితమే మా ధ్యేయం అని ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పతాకం ఎగరనుంది. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని అన్నారు.కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తిక పౌర్ణమి. శివనామస్మరణతో

# మారుమోగిన శైవక్షేత్రాలు

### శివాలయంలో శివునికి అభిషేకం

వెంకటాపురం నూగూరు నవంబర్ 5 సూర్యా మేజర్ న్యూస్:ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో కార్తీక పౌర్ణమి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శివాలయంలో శివునికి పాలతో, పంచామృతంతో అభిషేకాలు చేశారు. రెండవ సోమవారం కార్తీక పౌర్ణమి సదర్భంగా పెద్ద





సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాల్లో కార్తీక శోభసంతరించుకుంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. దీంతో శివాలయాలలో భారీ ఎత్తున క్యూలైన్లలో భక్తులు వేచి ఉన్నారు. ఆయా ఆలయాల వద్ద భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.





# కబ్జాల చరిత్ర ఎవరిదో గ్రామ ప్రజలకు తెలుసు



**అక్రమ కేసులకు భయపడం**

**గ్రామానికి చెందిన భూమిని కాపాడుతాం**

**బొడ్రాయి వద్దకు చర్చకు వస్తే భూమి ఎవరిదో తేలుతుంది**

**కొనయమాకుల గ్రామ కాంగ్రెస్ నాయకులు**

గీసుగొండ నవంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామంలో కబ్జాదారులు ఎవరో గ్రామ ప్రజలకు తెలుసని కొనయమాకుల గ్రామ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.కొనయమాకుల గ్రామంలో సర్వే నెంబర్ 783,784 లలో 16 ఎకరాలు ఉండగా గ్రామస్థుల అభిప్రాయం మేరకు 2 ఎకరాలు భూమి అమ్మినట్లు తెలిపారు. మిగిలిన14 ఎకరాల్లో 12 ఎకరాల భూమిని మధుపాల్ రెడ్డి పై గ్రామస్థుల అంగీకారంతో అగ్రిమెంట్ చేసినట్లు పేర్కొన్నారు. తదనంతరం పోలీస్ ధర్మారావు పేరు మీదికి పట్టా అయ్యిందని,783/784 సర్వే నెంబర్ లోని భూమిని మాత్రమే అమ్మరని,సర్వే నెంబర్ 784/ఆ లోని 18 గుంటలు భూమిలో ధర్మారావ్ కి భూమి లేదని స్పష్టం చేశారు.ఆ భూమి గ్రామానికి సంబంధించిన సిరిసె నర్సయ్య పేరు మీద ఉందని,18 గుంటల భూమిని పోలీస్ ధర్మారావు కలుపుకొని ప్లాట్లు పెట్టినట్లు ఆరోపించారు. గ్రామానికి చెందిన 18 గుంటల భూమిని గ్రామానికి ఇవ్వాలని పలు మార్లు ధర్మారావు దృష్టికి తీసుకెళ్ళిన కాలయాపన చేస్తూ జాప్యం చేశాడని,భూమి గురించి అడిగితే ఇవ్వనుపో అంటూ దౌర్జన్యంగా మాట్లాడారని అన్నారు.రెండు రోజుల క్రితం గ్రామస్థుల సహకారంతో తాము ఆ భూమి వద్దకు వెళ్ళి 18 గుంటల భూమి వరకు డోజర్ సహాయంతో దానిలోని హద్దురాళ్ళు తొలగించగా తమ పై అక్రమంగా కేసు పెట్టారని కాంగ్రెస్ నాయకులు సిరిసె రాజు,వజ్ర రాజు,లకిడే తిరుపతితో పాటు మరికొందరు కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఆరు ఎకరాల పూల తోట భూమిని కబ్జా చేసి ముగ్గురు వ్యక్తులు చనిపోవడానికి కారణమైన వ్యక్తులు,ఎస్సారెస్పీ కెనాల్ కింద పోయిన భూమిని తిరిగి వేరే సర్వే నెంబర్ పై పట్టా చేయించు కున్నావారు,ఖిలా వరంగల్ కు చెందిన ఓ వ్యక్తికి అక్రమ ఇంటి అనుమతులు ఇప్పించిన వ్యక్తులు ఎవరో గ్రామస్తులకు తెలుసని అన్నారు.కబ్జాల చరిత్ర మీదని,తాము గ్రామస్తుల కోసం గ్రామానికి చెందిన భూమిని కాపాడుతామని కబ్జాకు గురికానివ్వమని తేల్చి చెప్పారు.కబ్జాలు చేసిన వారి పై ఆధారాలతో సహా నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని,ఎవరు కబ్జాలకు పాల్పడ్డారో గ్రామ బొడ్రాయి వద్దకు రావాలని ధర్మారావ్ కు సవాల్ విసిరారు.కార్యక్రమంలో పీసాల రాజేశ్వరరావు,కాంధారి సంతోష్,మహ్మద్ రహీం,ఎండి సుకూర్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు టి. శ్రీనివాస్

మండలంలోని కొనయమాకుల గ్రామానికి చెందిన భూ వివాదంపై స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కరిస్తామని,ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి గ్రామానికి న్యాయం జరిగేలా చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులపై కేసు పెట్టడాన్ని ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## కోట గుళ్ళ దీపోత్సవానికి

# నూనె క్యాన్ల వితరణ



గణపురం రూరల్ నవంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరా లయం కోటగుళ్ళ లో నేడు సాయంత్రం బుధవారం నిర్వహించే దీపోత్సవానికి గణపురం మండల కేంద్రానికి చెందిన మూల స్వప్న రఘు గౌడ్, మాదాసు సునంద, సురేష్ గౌడ్ దంపతులు నూనె క్యాన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు దీపోత్సవానికి నూనె క్యాన్లను అందజేసిన వారికి కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# చేపల చెరువులు కాంట్రాక్టర్ల చేతుల్లో

**లాభం కాంట్రాక్టర్లకా..? మత్స్యకారులకా ?**

**కమిషన్లకు కక్కుర్తి పడుతున్న ముదిరాజ్ నాయకులు ఎవరు ?**



దంతాలపల్లి,నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చిన్న,మధ్యతరహ చెరువులను మత్స్య పారిశ్రామిక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మత్స్య శాఖ ద్వారా చెరువులను లీజుకు ఇస్తుంది. చెరువులను లీజుకు తీసుకున్న సహకార చట్టం ప్రకారం ఏర్పడిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు వారే స్వయంగా చేపలు పెంచుకొని,పట్టుకుని విక్రయించుకోవాలి తప్ప ఎట్టి పరిస్థితుల్లో కాంట్రాక్టర్ కు లీజుకు ఇవ్వవద్దు. ఒకవేళ లీజుకు ఇస్తే సహకార చట్టం మత్స్యశాఖ నిబంధనలు ప్రకారం ఆ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాన్ని రద్దు చేయవచ్చు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో మంగళవారం ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమం ఏర్పాట్ల కోసం వచ్చిన జిల్లా మత్స్యశాఖ అధికారి ముందే ఆ చెరువు లీజుకు ఇచ్చిన విషయం మత్స్యకార వర్గాల మధ్య ఘర్షణతో ఈ లీజు విషయం బయటపడింది. నిబంధనలను పక్కకు పెట్టి కమిషన్ల కక్కుర్తిలో మత్స్యకార సామాజిక వర్గాలకు చెందిన ముదిరాజ్ నాయకులు స్వయంగా ఈ లీజుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు బహిర్గతమయింది. మహబూబాబాద్ జిల్లాలో 205 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉండగా,1229 చెరువులు ఈ సహకార సంఘాల పరిధిలో ఉన్నాయని.దాదాపు 15 వేల 437 మంది మత్స్యకారులు నమోదు



కాగా,పరోక్షంగా మరో 25 వేల కుటుంబాలు ఈ మత్స్య సంపదను ఉపయోగించుకొని జీవనం కొనసాగిస్తున్నాయని. గత నాలుగైదేళ్ల నుంచి చేపల ఉత్పత్తి పెరుగుతున్నప్పటికీ మత్స్యకారులకు లాభం లేదని, లీజుకు తీసుకున్న కాంట్రాక్టర్లు,బినామీ దారులు మాత్రమే లబ్ధి పొందుతున్నారని మత్స్యకారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లీజుకు ఇచ్చిన చెరువులో ఉచిత చేప పిల్లల పోసే కార్యక్రమం వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటి? కమీషన్లకు కక్కుర్తి పడుతున్న ముదిరాజ్ నాయకులు ఎవరు? ప్రభుత్వ నిధులతో చేప పిల్లలు పోస్తే లాభం మాకు రావట్లేదని,నిజమైన మత్స్యకారుల మా హక్కులు కాలరాస్తున్నారని,ప్రభుత్వ పథకాలను కొంతమంది కాంట్రాక్టర్ల,బినామీ లీజు దారుల ప్రయోజనాలకు వాడుకుంటున్నారని. అక్రమంగా చెరువులను




కాంట్రాక్టర్లకు లీజుకు ఇవ్వడాన్ని అరికట్టడంలో మత్స్యశాఖ అధికారులు విఫలమవుతున్నారని,ముదిరాజ్ సమాజం,సభ్యులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.



# ప్రమాదాన్ని పొంచి ఉన్న రోడ్డు మార్గాలు

**గత సంవత్సరం ఇదే పరిస్థితి**

**అయినా పట్టించుకోని అధికారులు**

**కనీస మరమ్మత్తులకు నోచుకోని వైనం**

**నిద్రమత్తులో పాలకులు**



ఇనుగుర్తి, నవంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల కురిసిన భారీ వర్షానికి మహబూబాబాద్ జిల్లాలోనే ఇనుగుర్తి మండల కేంద్రంలో అత్యధిక వర్షపాతం నమోదు అయిన విషయం తెలిసిందే. ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షానికి వాగులు,వంకలు, చెరువులు పొంగి పొర్లడంతో భారీ వరద ప్రవాహంగా మారి ఇనుగుర్తి మండల కేంద్రం నుండి సీతారాంపురంకు వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్నటువంటి లో లెవెల్ వంతెనకు పెద్ద రంధ్రం పడి ప్రమాదాన్ని సూచిస్తుంది. ఊహించని స్థాయిలో వరద ప్రవాహం రావడంతో వంతెనకు ఇరువైపులా ఉన్న రోడ్డు వరద ప్రవాహానికి కొట్టుకపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గత సంవత్సరంలో కూడా ఇదే మార్గంలో ఇలాంటి పరిస్థితి నెలకొన్నప్పటికీ తాత్కాలికంగా మట్టిని పోసి వదిలేశారు. అదేవిధంగా ఇనుగుర్తి మండల కేంద్రం నుండి లాలు తండా మీదుగా అన్నారం షరీఫ్ కు వెళ్లే మార్గంలో ఉన్నటువంటి బ్రిడ్జి పరిస్థితి దారుణంగా మారి వాహనాల రాకపోకలకు వీలు లేకుండా ప్రమాదకరంగా ఉంది. గత సంవత్సరం స్థానిక ఎమ్మెల్యే వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ సంవత్సరం గడుస్తున్న కనీసం శంకుస్థాపన పనులు కూడా ప్రారంభించలేదని ఏడాది కావస్తున్న అధికారులు, పాలకులు ఈ మార్గాలను పట్టించుకోకుండా జాప్యం



చేస్తున్నందుకు మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు,పాలకులు వెంటనే స్పందించి పురాతన వంతెనలను తొలగించి వరద ప్రవాహం తగలకుండా హై లెవెల్ వంతెనలను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**పర్యటనలకే పరిమితమైన పాలకులు**

**బేతమల్ల చంద్రయ్య, ఇనుగుర్తి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు**

ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఇనుగుర్తి మండల కేంద్రంలో నుండి ప్రధమంగా సీతారాంపురంకు మరియు అన్నారం షరీఫ్ కు వెళ్లే మార్గంలో



ఉన్నటువంటి వంతెనలకు ఇరువైపులా ఉన్న రోడ్డు కొట్టుకుపోయి వాహనాల రాకపోకలకు వీలు లేకుండా మారి ప్రమాదాన్ని తలపిస్తుంది.గత సంవత్సరం కూడా ఇవే రోడ్డు మార్గాలు భారీ వరద ప్రవాహానికి పూర్తిగా దెబ్బతిన్నాయి. అప్పుడు స్థానిక ఎమ్మెల్యే వరద ప్రభావిత ప్రాంతాలను పర్యటించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఈనాటి వరకు కనీసం ఎలాంటి శంకుస్థాపన పనులు ప్రారంభించకుండా జాప్యం చేస్తున్నారు. దీన్నిబట్టి చూస్తే అధికార పార్టీ పాలకులు కేవలం పర్యటనలకే పరిమితమైనట్లు స్పష్టమవుతుంది. ఇప్పటికైనా పాలకులు,సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రమాదాలు పొంచి ఉన్న వరద ప్రభావిత ప్రాంతాల్లో రోడ్డు మార్గాలను వంతెనలను ఏర్పాటు చేయాలి.



# భక్తులతో కిటకిటలాడిన కందికొండ జాతర



కురవి నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య):భక్తుల శరణుఘోషతో కందగిరి మార్మోగింది.కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం భక్తులతో కందగిరి పర్వతం కిటకిటలాడింది. కందికొండ గుట్టపై ఉన్న లక్ష్మీనరసింహస్వామి జాతరకు భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులు వేకువజాము నుంచే స్వామివారిని దర్శించుకున్నారు. చిన్న పిల్లలు మొదలుకుని వృద్ధులు స్వామి వారిని దర్శించుకునేందుకు కాలినడకన బయలుదేరారు.స్వయభువుగానున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని లక్ష్మి నరసింహ స్వామివారి దర్శనానికి బయలుదేరారు పవిత్ర కోనేరులో స్నానాలచరించిన అనంతరం తలవెంట్రుకలు అప్పజెప్పి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల తాకిడికి మెట్ల మార్గం కిక్కిరిసిపోయింది.కోరిన కోర్కెలు తీర్చాలని స్వామివారికి భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు.అఖండ దీపం దర్శనం తో భక్తులు పులకించి పోయారు

### స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే సతీమణి జాటోతు ప్రమీల

కందగిరి మహాజాతర సందర్భంగా కందికొండ శ్రీ లక్ష్మి నరసింహ



జాతరలో కిక్కిరిసిన భక్త జనం

స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే సతీమణి జాటోతు ప్రమీల

మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్

మొక్కులు చెల్లించుకున్న భక్తులు



స్వామివారి ని డోర్నకల్ ఎమ్మెల్యే సతీమణి జాటోతు ప్రమీల దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.కాంగ్రెస్ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.ముందుగా స్వయంభువు శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతరలో భక్తులతో కలిసి చిరువ్యాపారుల తో సంభాషించారు.కార్యక్రమం లో మహబూబాబాద్ ఏ ఎం సి చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గార్లపాటి వెంకట రెడ్డి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం,మలిశెట్టి వేణు,దయ్యాల శ్రీధర్ ,తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రత్యేక పూజలు

శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి సన్నిధిలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెంట బిఆర్ఎస్ యువనాయకుడు గుగులోత్ శ్రీరాంనాయక్, బోడ శ్రీను,నెహ్రూ నాయక్ నరహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### కందగిరి మహాజాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్

కందగిరి మహాజాతర ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని



జాగరుకతతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

### కొండంత జాతరకు కొసిరి కొసిరి ఏర్పాట్లు.

ప్రతి ఏడు కార్తీక పౌర్ణమి సందర్భంగా అంగ రంగ వైభవంగా నిర్వహించనున్న ఖండగిరి లక్ష్మి నరసింహ స్వామివారి జాతరలో ఏర్పాట్లు అంతంత మాత్రంగానే ఉన్నాయి.సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.మొదలు పెట్టిన రోడ్డుపనులు జాతర సమయానికి పూర్తి కాకపోవడం తో ప్రభుత్వాలు మారిన అభివృద్ధి శూన్యమని భక్తులు పెదవి విరుస్తున్నారు.

### పార్కింగ్ లో అడ్డగోలు వసూళ్లు.

జాతరలో వాహనదారులకు పార్కింగ్ టెండరు దారులు జాతరకు వచ్చే ప్రతి వాహనానికిరూ.50 ఇవ్వల్సిందేనని లేకపోతే ఎగబడి ఏకంగా తాళం తీసుకొని హల్ చల్ చేశారు .పార్కింగ్ స్థలంలోవాహనం పార్క్ చేస్తే వసూలు చెయ్యాలి కాని ....జాతరకు వచ్చే ప్రతి వాహనానికి వసూలు చేయడం ఏందని వాహనాదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పంచాయతీ అధికారుల అన్ని వాహనాలకు వసూల్ చేయమంటేనే వసూల్ చేస్తున్నామని టెండర్ దారులు రెచ్చిపోతున్న అన్ని వాహనాలకు ఇష్టారాజ్యంగా వసూల్ చేస్తున్న పోలీసులు మాత్రం ప్రేక్షక పాత్ర వహించారు .పంచాయతీ అధికారులు ఒక్క రోజు జాతరే వాహనదారులు ఇచ్చేది ఒక్క రోజే అనడం తో నిర్లక్ష్యం ఏపాటిదో తెలుస్తుంది.



# ఆధ్యాత్మిక ఆరాధనతో బుగులోని జాతర

రేగొండ, నవంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య): భక్తిశ్రద్ధల నడుమ శ్రీ బుగులోని వేంకటేశ్వర స్వామివారి జాతర రెండవ రోజు ఆధ్యాత్మిక వైభవంతో కాంతులీనింది. మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులోని బుగులోని వెంకన్న జాతరలో బుధవారం భక్తిశ్రద్ధలతో స్వామి వారి దర్శనం, నిత్యపూజలు, ఏనుగు, గుర్రం, మేక వాహనాల ఊరేగింపు అద్భుతంగా జరిగాయి. ఉదయం నుండి స్వామి వారి దర్శనానికి భక్తజనులు పెద్దఎత్తున బయలుదేరి మొక్కులు చెల్లించుకున్నారు.

### గండదీపం వెలుగుల్లో విరాజిల్లిన జాతర

గుట్ట శిఖరాగ్రంలో గండదీపం వెలిగించి స్వామివారిని ఆరాధించిన భక్తులు పూజలు, హారతులు నిర్వహించారు. గండదీపం వెలుగుల్లో జాతర పరిసరాలు విరాజిల్లుతూ ప్రాంగణం అంతా పవిత్రతతో కళకళలాడింది. భక్తులు వేలాదిగా తరలివచ్చి భక్తి నినాదాలతో గుట్టల నిండా గోవింద గోవింద అంటూ మార్మోగించారు.





### ఉట్టిపడిన కార్తీక పౌర్ణమి శోభ

బుధవారం కార్తీక పౌర్ణమి కావడంతో, మహిళలు ప్రత్యేక పూజలతో భక్తి ఉత్సాహాన్ని మరింత పెంచారు. గుట్ట కింది శివాలయం వద్ద పరమేశ్వరుని ఆరాధనతో ఆధ్యాత్మిక కార్తీక శోభ సంతరించుకుంది. మహిళలు పూజలతో దీపారాధన చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. భక్తజన సందోహం, వాహనాల ఊరేగింపులు, హారతులు, దీపాల వెలుగులు, నిత్యపూజలతో బుగులోని వెంకన్న జాతర కళకళలాడింది.

### ప్రజలకు సుఖశాంతులు కలగాలి : ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుగులోని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరికీ సుఖసంతోషాలు చేకూరాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అలాగే శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదన చారి కూడా స్వామివారిని దర్శించుకున్నారు.





## భారత గడ్డపై వందేళ్ళ చరిత్ర సిపిఐది

### సిపిఐ బస్సు జాతను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి




హనుమకొండ , నవంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: భారత గడ్డపై సిపిఐది వందేళ్ళ చరిత్ర అని, వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా ఈనెల 18, 19 తేదీల్లో హనుమకొండ జిల్లాలో జరిగే రాష్ట్ర బస్ జాతను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి పిలుపునిచ్చారు. బుధవారం బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ ప్రజా సంఘాల సమావేశం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి హాజరై మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి పోరాడిన చరిత్ర సిపిఐది అని, భారత దేశ గడ్డపై 100 సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించినటువంటి పార్టీ సీపీఐ అని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం అంతరాలు లేని సమాజం కోసం, భూ సంస్కరణలు అమలు కోసం, పీడిత తాడిత ప్రజలకు అండగా వెట్టి చాకిరి విముక్తికై, బానిసత్వానికి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని పేర్కొన్నారు. దున్నేవానికే భూమి నినాదంతో దొరల గడిలను బద్దలు కొట్టి, పేదవాడికి భూములు పంచిన చరిత్ర సిపిఐ దన్నారు. అధికారం లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారికోసం, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నదని కమ్యూనిస్టు పార్టీ అని ఆన్నారు. డిసెంబర్ 26న ఖమ్మం వేదికగా జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని, ఇందుకోసం ప్రతి ప్రజా సంఘం నడుం బిగించాలని చెప్పారు. సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈనెల 18, 19 తేదీల్లో హనుమకొండ జిల్లాలో రాష్ట్ర బస్ జాత జరుగునని తెలిపారు. ఈ బస్ జాత నవంబర్ 18 తేదీన బీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరుకు చేరుకొని 19వ తేదీన పరకాలలో ముగించుకొని భూపాల పల్లి జిల్లాకు వెళుతుందని అన్నారు. బస్ జాతలో పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఎన్ ఎ స్టాలిన్, మునిగాల బిక్షపతి, బత్తిని సదానందం, జక్కు రాజు గౌడ్, ఎదునూరి వెంకట్రాజం, కొట్టపాక రవి, వేల్పుల సారంగపాణి, కామెర వెంకట రమణ, గుంటి రాజేందర్, యాళ్ళ సంజయ్, కండె నర్సయ్య, దామెర సుదర్శన్, అలువాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

### పేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### రూ.1కోటి 57 లక్షల73వేల సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన





గీసుగోండ నవంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.బుధవారం గీసుగోండ మండలంలోని వంచనగిరి,శాయంపేట, ఊకల్,మచ్చాపూర్, ఎలుకుర్తిహవేలీ, మనుగోండ, గీసుగోండ గ్రామాలలో సి ఆర్ ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టిన రూ.1కోటి 57 లక్షల73వేల సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు డీజే, డప్పు చప్పుళ్ళు,కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని,ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామనితెలిపారు.అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



# మైనర్ బాలికపై అత్యాచారయత్నం

### బాధితురాలు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు

### తొర్రూర్ మండల ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్

తొర్రూర్ నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) : ఓ మైనర్ బాలికపై అత్యాచారయత్నం చేసిన ఘటన తొర్రూరు పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై



గొల్లమూడి ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక పట్టణ పరిధిలో ఓ వ్యక్తి మైనర్ బాలికపై అత్యాచారం యత్నానికి పాల్పడగా, ఈ విషయాన్ని మైనర్ బాలిక ఆమె తల్లిదండ్రులకు, చెప్పే క్రమంలో నిందితుడి తల్లి తండ్రి, నానమ్మ ముగ్గురు కలిసి, మైనర్ బాలిక తండ్రి పై దాడి చేశారని, బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# నవంబర్ 9న జిఎంపిఎస్ 3వ జిల్లా మహాసభ జయప్రదం చేయండి

### గొల్లకురుమ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్

చెన్నారావుపేట నవంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య: నవంబర్ 9న నర్సంపేట పట్టనం లో పద్మశాలి ఫంక్షన్ హాల్లో జరుగు గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా మూడో మహాసభ జయప్రదం చేయండి అని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘంజీఎంపీస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ గొల్లకురుమలకు పిలుపునిచ్చారు.బుధవారం చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో జిఎంపిఎస్ వరంగల్ జిల్లా మూడవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరణ చేశారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ గొల్లకురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని,గొల్లకురు మల సమస్యల పరిష్కరణకై ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు, ఎన్నికల్లో గొల్లకు



రుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, వృత్తి రీత్యా గొల్లకురుమలు మూగజీవాల మేపుటకు వెళ్ళినప్పుడు విష పురుగుల వల్ల, వివిధ రూపాల్లో చనిపోతున్నారని, చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబానికి పదిలక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేసి, మూగజీవాలకు ఎల్లవేళలా వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు, తదితర సమస్యల పరిష్కారానికి వరంగల్ జిల్లా మూడవ మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని వారు వివరించారు, ఈ మహాసభ జయప్రదంకై గొల్లకురుమలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బోయిన నాగరాజు, జక్క రవి, కాసాని ఎర్రన్న, మల్లయ్య, కాసాని సుధాకర్, జక్క వెంకన్న, వడగండ్ల చిన్నరాజు, తోగరు కుమార్, రాజు కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఓటు హక్కును హరించేందుకు బిజెపి కుట్ర

### లలన్ సింగ్ ను కేంద్ర మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలి

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

జనగామ టౌన్, నవంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: పేదవాడి ఓటు హక్కును హరించేందుకు బిజెపి కుట్ర చేస్తున్నదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సీపీఐ జనగామ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జనగామ లోని గబ్బెట గోపాల్ రెడ్డి భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి జువారి రమేష్ అధ్యక్షత వహించగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ పేదవాడిని పోలింగ్ బూత్ వరకు రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. కేంద్ర మంత్రి లలన్ సింగ్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అని అన్నారు. దేశంలో పేదలను ఎన్నికలకు దూరం చేసేందుకు బీజేపీ కుట్ర పన్నిందని, పేదలంటే బీజేపీకి చిన్నచూపు అని అన్నారు. పేదలను ఓట్లు వేయనీయవద్దని చెప్పిన లలన్ సింగ్ ను కేంద్ర మంత్రి మండలి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కేంద్రం ఓటరు ప్రత్యేక జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్లను తొలగించేందుకు సిద్ధమైందని అన్నారు. కేంద్రం ప్రభుత్వ కనుసన్నల్లో ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ను చేపట్టిందని, ఎస్ఐఆర్ ను రాజకీయ అస్త్రంగా ఉపయోగించి ఎన్నికలకు ముందు ఓటర్లను బెదిరించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.




### ఖమ్మం బహిరంగ సభకు తరలిరండి

సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సి హెచ్ రాజారెడ్డి మాట్లాడు తూ డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభకు జనగామ జిల్లా నుండి భారీ సంఖ్యలో పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు జీడి ఎల్లయ్య, రావుల సదానందం,పాతూరి ప్రశాంత్, కావటి యాదగిరి, చొప్పరి సోమయ్య, జిల్లా సమితి సభ్యులు, మండల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ పార్టీ లో బిఆర్ఎస్ నాయకుల చేరిక

### కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన

### వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల

హనుమకొండ, నవంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కి చెందిన వార్డు సభ్యులు జి.రాము, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు అంజద్ అలీ, ఎండి జావిద్, ఎండి ఆసిఫ్ లు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రమేష్ నాయక్ ఆధ్వర్యంలో వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, విజయ డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి సాధారణంగా ఆహ్వానించారు.







# నల్ల నర్సింహులు ఆశయాల సాధనకు యువత రాజకీయాల్లోకి రావాలి

### సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి

నల్లబెల్లి ,నవంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన నాయకుల్లో ఒకరైన నల్ల నర్సింహులు స్ఫూర్తితో నేటి యువతరం నీతి వంతమైన రాజకీయాల కోసం ముందుకు రావాలని కుమారస్వామి అన్నారు. నల్లా నర్సింహులు 32వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన నల్లబెల్లి సుమంగళి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ సాయుధ పోరాట వీరుడు అయిన నల్ల నర్సిం హులు వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన అనంతరం సిపిఐ మం డలం కార్యదర్శి కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న కుమారస్వామి మాట్లాడుతూ నాటి భూస్వామ్య వ్యవస్థలో బలంగా ఉన్న వెట్టి చాకిరికి అణిచివేతకు, భూస్వాముల దోపిడికీ వ్యతి రేకంగా జరిగిన సాయుధరైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన నాయకుల్లో ఒకరైన నల్ల నరసింహులు పేదలను సమీకరించి భూస్వామ్య గుండాలతో పాటు నిజాం రజాకారులతో తలపడ్డాడని అన్నారు. భూస్వాముల దగ్గర ఉన్న 10 లక్షల ఎకరాల భూములను పంచడమే కాకుండా నాలుగువేల గ్రామాలను విముక్తి చేసిన ఆ పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ జెండాను



సమున్నతంగా నిలబెట్టిన నల్ల నరసింహులు ఆశయాలను సాధించడానికి. రూపం మారినా, స్వభావం మారినా పేదలు బహుజనులు మెజారిటీ వర్గాలను పరోక్షంగా దోపిడి చేసే పాలకుల విధానం మారలేదన్నారు. విద్యా ఉద్యోగాలను బహుజనులకు అందకుండా అగ్రకుల కార్పొరేట్ పాలకులు కుట్రలు చేస్తున్నారన్నారు అందుకే బహుజనులకు ఉచిత విద్య వైద్య ఉపాధి రంగాలలో బహుజనుల వాటా బహుజన ఇవ్వడానికి పాలకుల మీద ఉద్యమం చేయడానికి నేటి యువత ముందుకు రావాలన్నారు. సమావేశంలో కోల లింగయ్య, బొద్దుల నరసయ్య. ముస్తఫా జక్కుల నర్సింహస్వామి రవి బాబు శ్రీను తదితరులు పాల్గొన్నారు



# కార్తీక పౌర్ణమి శివనామస్మరణతో మారుమోగిన గుండం శివాలయం

### శివాలయంలో శివునికి అభిషేకం

### శివాలయాన్ని దర్శించుకున్న కొత్త గూడ ఎస్ ఐ రాజ్ కుమార్



కొత్త గూడ నవంబర్ 05 (మేజర్ న్యూస్ (సూర్య): కొత్తగూడ మండలం లో కార్తీక పౌర్ణమిబుధవారంపర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని గుండం శివాలయంలో శివునికి పాలతో, పంచామృతంతో అభిషేకాలు చేశారు. కార్తీక పౌర్ణమి సదర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయంలో కార్తీక శోభసం తరించుకుంది. తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయం వద్ద భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా గుండం



శివాలయాన్ని దర్శించుకున్న కొత్తగూడ ఎస్ ఐ రాజ్ కుమార్ శివాలయంలో శివాభిషేకం శివారాధన పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించిన ఆలయ పూజారి భాను ప్రసాద్ శాస్త్రి. ఈ సందర్భంగా ఆలయ పూజారి భాను ప్రసాద్ శాస్త్రి మాట్లాడుతూ.. గుండం శివాలయం పాకాల అడవులలో ప్రసిద్ధి చెందిన గుండం చెరువుగట్టున 12వ శతాబ్దంలో కాకతీయులు శ్రీ గణపతి దేవుడు నిర్మించిన శైవ క్షేత్రం గుండం శివాలయం అని ఆలయం పశ్చిమ ముఖంగా ఉంటుంది సద్యోజాతముఖము కలిగిన శివాలయంలో శ్రేష్టమైనది ఉత్తమమైనది బ్రహ్మసూత్రం కలిగిన శివాలయం అని ఆలయ పూజారి భాను ప్రసాద్ శాస్త్రి అన్నారు.




## కాకతీయుల కాలం నాటి శివాలయం...

# కోరిన కోరికలెల్ల తీర్చేటి రామలింగ క్షేత్రం



దంతాలపల్లి, నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): ఒకప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లా నేటి మానుకోట జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామంలో కాకతీయులు తవ్వించిన తటాకంకి దగ్గరలో లింగ రూపంలో నెలవైన పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని కాకతీయ రాజులే ప్రతిష్టించారు.ఒకప్పటి ముప్పారం కలాన్ (పూర్వ పేరు) నుండి నేటి పెద్దముప్పారం వరకు కోరిన కోరికలను తీర్చే దైవంగా పూజలందుకుంటున్న రామలింగేశ్వరుడు.దేవాలయ కట్టడం కూడా నేటికీ చెక్కు చెదరకుండా పటిష్టంగా వుండడం విశేషం.గర్భ గుడి,ఆలయ గోపురం పై శిల్ప కళ, కళ్యాణ మండపం నాటి వాస్తు సూత్రాలతో కట్టిన కోవెల..ప్రశాంత వాతావరణంలో కాకతీయుల కాలం నుండి నేటికీ నిత్య అభిషేకాలు,పూజా క్రతువులు నిర్వహిస్తూ నేటికీ అత్యంత వైభవంగా వెలుగొందుతున్న దేవస్థానం.. పారుపల్లి రామన్న,భీమన్న,విద్యాసాగర్, వెంకన్న, సత్యనారాయణ, ఉపేందర్ ,రాజమౌళి వీళ్ళ కుటుంబీకుల ఆధ్వర్యంలో నిత్యం పూజలతో వెలుగొందింది. నేడు అదే గుడిని వైదిక గ్రామ పురోహితులు కీ.శే. పోలంపల్లి నరసింహమూర్తి కుమారులైన రమణ శర్మ,పవన్ శర్మ రూపంలో దేవాలయానికి పెద్దపీఠ వేస్తూ రామలింగేశ్వర స్వామికి అత్యంత వైభవంగా అభిషేకార్చన,హోమ, నిత్య పూజా కార్యక్రమాలతో భక్తుల సహకారంతో గ్రామ సుభిక్షానికి కృషి చేస్తూ పారుపల్లి కుటుంబీకులకు కొనసాగింపుగా అన్ని తామై దేవాలయాన్ని పర్యవేక్షిస్తున్నారు.దేవాలయం గుడి గర్భాలయంలో వున్నటువంటి శ్రీ చక్రం ఇక్కడి ప్రత్యేకత.దీనిని లింగ రూప రామలింగేశ్వర స్వామి ప్రతిష్ఠ సమయంలో కాకతీయులు ఏర్పాటు చేశారు.ప్రస్తుత గ్రామ పురోహితుల ఆధ్వర్యంలో 2012 నుండి గత 13 ఏళ్లుగా ప్రతి కార్తీకమాసం పలు రకాలైన ప్రత్యేక పూజా కార్యక్రమాలతో,వేద మంత్రోచ్చారణల మధ్య పార్వతీ రామలింగేశ్వర స్వామికి వివిధ రకాల కైంకర్య సేవలు చేస్తూ వున్నారు.ఆలయంలో రోజువారీ జరిగే పూజలు ఒక ఎత్తు అయితే శివుడికి ప్రీతికరమైన కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమాలు ఒక ఎత్తు..మొదటి సంవత్సర కార్తీక మాసం 365 లింగ రూప రామలింగేశ్వరునికి మహా లింగార్చన వేద పండితుల మధ్య ప్రత్యేక హోమాలు.రెండవ సంవత్సర కార్తీక మాసాధ్యంతం నిత్యం మహాన్యాస పూర్వక విశేష అభిషేకం,రుద్ర హోమం.మూడో సంవత్సర కార్తీక మాసంలో సహస్ర లింగార్చన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం.నాలుగో సంవత్సరం కార్తీక మాసం లక్ష బిల్వార్చన ప్రత్యేక అర్చన,హోమాలు.ఐదవ కార్తీక మాసంలో ఘటఘటాభిషేకం నిత్య పూజా అభిషేకాలు.ఆరవ సంవత్సరం కార్తీక మాసంలో నవ చండి యాగం, వైభవోపేతంగా పార్వతీ రామలింగేశ్వరుల కళ్యాణం.ఏడవ కార్తీక మాసంలో ప్రతి రోజూ ప్రత్యేక పుష్పాలంకరణలో రామలింగేశ్వరుడి దర్శనం,చివరి రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం.ఎనిమిదవ సంవత్సరం కార్తీక మాసంలో ప్రతి రోజు మహాన్యాస పూర్వక అభిషేకాలు రుద్ర హోమం నిత్య అలంకరణలు.తొమ్మిదో కార్తీక మాసంలో అఘోరాత్ర అభిషేక కార్యక్రమాలు శివ పార్వతుల కళ్యాణం.పదవ సంవత్సరం కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు పుష్ప లింగార్చన కార్యక్రమాలు జరిగాయి.పదకొండవ సంవత్సరం కార్తీక మాసం శత రుద్ర యాగం,విగ్రహాల సంప్రోక్షణ,వేద స్వస్తి శివ పార్వతుల మాహ ప్రసాద వితరణ కార్యక్రమం.పన్నెండవ కార్తీక మాసాన చండీయాగం, రుద్రయాగం,సూర్య నమస్కారాలు,నవగ్రహ హోమం,వాస్తు హోమం,వేద స్వస్తి,శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం,అన్న ప్రసాద వితరణ,శివ పార్వతుల ఊరేగింపు మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు.

హర హర కాశీ రామలింగేశ్వరా
ముజ్జగములేలు జంగరా మాకై కదలిరా
ముత్యమంత ఉదకమైన మురిసేటి మూడు కన్నులవాడా
కోరిన కోరికలెల్ల నిష్కపటముగా ఋణం లేకుండా తీర్చేటి భోళా శంకరా
పత్రమైన,పుష్పమైన ప్రియముగా స్వీకరించే లయకారుడా
భస్మమైనా,భక్తి అయిన కాయముపై ధరించే భయహరుడా
భక్తి తోడ పిల్వ రామలింగ... శక్తి తోడ పల్కు శివగంగ



### కార్తీక మాస వైభోగం...

కార్తీక మాసమంతయు భక్తితో నీకు చేసిన అభిషేకార్చన వేదమంత్రోచ్చరణలతో ఆనందభరితుడవై మాయందు దయతో కోరుకున్న కోర్కెలు నెరవేర్చ కదిలిన భోళా శంకరా.ఈ మాసాధ్యాంతం పూజా కార్యక్రమాలతో అలసి సొలసి ఈ సాయంత్రపు సమయాన ఆ చల్లటి గాలుల మధ్య సేద తీరుతూ మా పుర వీధుల విహారంకై విచేయుచున్న శివయ్య.ధగధగ మెరిసే కాంతుల మధ్య దేదీప్యమానంగా దర్శనమిస్తూ కన్నుల పండుగగా సాగే నీ ఊరేగింపు చూడ మది పరవశంతో తడి కన్నులై నీ చరణాలను శరణు కోరుతుంది శివయ్య ఇలా ప్రతి సంవత్సరము కార్తీక మాసంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను రామలింగేశ్వర స్వామి భక్తుల,గ్రామస్తుల సహాయ సహకారంతో దేదీప్యమానంగా మహోన్నతంగా నిర్వహిస్తూ వస్తున్నారు..దేవాలయ అర్చకులు రమణ శర్మ పవన్ శర్మ ఎంతో శ్రమ తీసుకొని భక్తుల సహకారంతో దేవాలయం కి కావలసిన జరగవలసిన అభివృద్ధి చేస్తూ విధిగా పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చే భక్తులకి ఎలాంటి ఇబ్బందీ లేకుండా సౌకర్యాలు కల్పించారు.

### ఆలయ ప్రత్యేకతలు

ఆహ్లాదంగా,అడుగు పెట్టగానే ప్రశాంత వాతావరణంలో గుడి వాతావరణం మనసులో భక్తి భావాన్ని తట్టి లేపుతుంది..గ్రహ దోషాల దృష్ట్యా వివాహం



కాని వారు,సంతానం లేనివారు ఈ ఆలయంలో ప్రత్యేక పూజా అభిషేకాలు,నవగ్రహ పూజ,గోపూజ, నాగ దోష నివారణ పూజలు నిర్వహించడం వల్ల వివాహం జరగడం, సంతాన ప్రాప్తి కలుగుతుందని ఇక్కడి ప్రసిద్ధి.శ్రీనివాస భక్త జన మండలి వారి ఆధ్వర్యంలో ప్రతి వారం భజన కార్యక్రమాలు..నవగ్రహ పూజలు హోమాలు,నాగ దోష,కుజ దోష నివారణ పూజలు, ఇక్కడి లింగ రూపం కాశీ నుండి తెచ్చి ప్రతిష్టించారు,50



అడుగుల గాలి గోపురం,నందీశ్వరుడి అర్ధ మండపం,రాతి మీద విగ్రహం ఇక్కడ విశేషంగా చూడవలసిన ఆలయ ప్రత్యేకతలు.ప్రతి శివరాత్రికి శివ పార్వతుల కళ్యాణం,బండ్లు తిరుగుడు పండుగను జాతరలాగ నిర్వహిస్తుంటారు..చెక్కతో చేసిన 20 అడుగుల రథం శివ పార్వతుల ఊరేగింపును ఘనంగా నిర్వహించేవారు.విద్యారణ్య మహా సంస్థానాధీశ్వరులు శ్రీ శ్రీ శ్రీ శంకరాచార్య జగద్గురువులు హంపి విరూపాక్ష పీఠాధిపతి గురువులు కూడా ఇన్ని ప్రత్యేకతలు వున్న దేవాలయాన్ని సందర్శించారు.జగద్గురు గీతా ఆశ్రమ పీఠాధిపతి బ్రహ్మశ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామి వారు కూడా ఈ రామలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు.అలాగే సినీ,రాజకీయ ప్రముఖులు కూడా స్వామి వారి దర్శానికి ఈ దేవాలయానికి వస్తుంటారు. ఈ దేవాలయానికి ఇతర ప్రాంతాల నుండి కూడా రవాణా సౌకర్యం గలదు.వరంగల్, మహబూబాబాద్ నుండి తొర్రూరు మీదుగా బస్ సౌకర్యం,సూర్యాపేట ఖమ్మం నుండి దంతాలపల్లి మీదుగా రవాణా సదుపాయం కలదని ఆలయ అర్చకులు తెలిపారు.సర్వజన సుఖినోభవంతు అందరికీ శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆశీస్సులు కలగాలని కోరుతూ ఆలయ అర్చకులు పోలంపల్లి రమణశర్మ,పవన్ శర్మ తెలిపారు.

---



## కార్తీక పౌర్ణమి సందర్భంగా శివనామ స్మరణతో మారు మ్రోగిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం

నల్లబెల్లి, నవంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా అశేష భక్తజన సందో హంలో స్వామివారికి అంగరంగ వైభవంగా ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఉసిరి దీపాలతో స్వామివారికి ఆలయ ప్రధాన పూజారి పెందోట మురళీమోహన్ చారి , రాంప్రసాద్ పూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 6:30 నిమిషాల నుండి ఆకాశదీప దర్శనం కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. భక్తులు సాయంత్రం 6:30 నుండి ఆకాశదీప దర్శనం చేసుకుని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు . కార్యక్రమా నిర్వాహకులు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ ధర్మకర్తలు తాటిపెల్లి రవీందర్ , ఆలయ కమిటీ అధ్యక్షులు గందె శ్రీనివాస్ గుప్తా, పురాం బద్రీనాథ్, మార్తా మార్కండేయ, పాండవుల రాంబాబు, మిట్టగడుపుల సాక్షి సాంబయ్య, ముత్యాల కుమారస్వామి , వీరన్న , కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



## కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో అంగ రంగ వైభవంగా

# కార్తీక పౌర్ణమి వేడుకలు



### స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు

### ఆలయంలో ఘనంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భ క్తులు

పరకాల, నవంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని శ్రీ భవానీ కుంకుమేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కోమాళ్ల పల్లి నాగభూషణ శర్మ, కోమాళ్ల పల్లి సంపత్ కుమార్ శర్మ ల ఆధ్వర్యంలో ఉదయమే స్వామి వారికి రుద్రాభిషేకాలు , అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారికి దర్శించుకున్నారు. దీపాలు వెలగించి తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని స్వామి వారిని వేడుకున్నారు. ఆలయంలో శ్రీ సత్య నారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. కొత్తూరు నాగేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఆలయంలో నిర్వహించిన జ్వాలాతోరణం లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, మహా రుద్రయాగ సమితి అధ్య క్షులు , సభ్యులు మాట్లాడుతూ



నవంబర్ 17వ తేది సోమవారం కార్తీక మాస మహా రుద్రయాగము కుంకుమేశ్వరస్వామి ఆలయానికి చెందిన పశువల సంత ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై మహా రుద్ర యాగ యాగాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మిర్చి తోటల పరిశీలించిన జిల్లా ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్



మల్హర్,నవంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల, ఎర్రగుంట శివారులో ఇటివల కురిన మొంథా తుఫాను, బారీ వర్షాల కారణంగా నీట మునిగిన మిరప తోటలను బుధవారం జిల్లా ఉద్యనా అధికారి కె. సునీల్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో చర్చించి పంటను రక్షించడానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. తోటల్లో నిల్వ నీటిని వెంటనే బయటకు వెళ్లేలా గుంటలు,కాలువలు త్రవ్వి డ్రైనేజీ సదుపాయాలు ఏర్పాటు చేయాలని తోట చుట్టూ నీటి ప్రవాహం సులభంగా ఉండేలా కాల్వలు, నాళాలు శుభ్రం చేయాలని అన్నారు. అధిక తేమ కారణంగా వేరుల కుళ్ళు వ్యాధి వచ్చే అవకాశముందని దీని నివారణ కొరకు నీరు తగ్గిన వెంటనే ట్రైకోడెర్మా విరైడే లేదా ఫ్సూడోమోనాస్ ఫ్లోరసెన్స్ కలిగిన జైవ నాశనకారిని వేర్ల చుట్టూ పిచికారీ చేయాలని తెలిపారు.కిలో ట్రైకోడెర్మా + వంద కిలోల పూడి ఆవు పేడ లేదా ఎరువులో కలిపి తోటలో చల్లడం ద్వారా వేరుల వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు.జీవ సంబంధిత పద్ధతులతో పాటు అవసరమైతే రసాయనిక ఫంగిసైడ్లను కూడా వాడవచ్చని సూచించారు.రసాయనిక నియంత్రణ చర్యలలో భాగంగా, వేరుల కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా/లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి లేదా మెటాలాక్సిల్+మాంకోజెబ్ 2.5 గ్రా/లీటర్ నీటిలో కలిపి స్ప్రే చెయ్యాలి.మిరప మొక్కల పునరుద్ధరణ చర్యలు నీరు తగ్గిన తర్వాత, మొక్కలు తిరిగి పుంజు కునేందుకు హ్యూమిక్ యాసిడ్ లేదా అమినో యాసిడ్ 3 మి.లీ/లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.అలాగే మైక్రోన్యూట్రియెంట్స్ కలిపి పిచికారీ చేయడం ద్వారా మొక్కలు పునరుద్ధరించుకుని ఆకులు తిరిగి పచ్చగా మారుతాయని రైతులకు తగిన జాగ్రత్తలు తెలిపారు.



## లెంకలగడ్డ లో సుడిగాలి బీబచ్చం

### సుమారు 10 ఎకరాల వరకు

### పంట నష్టం అటవీలో చెట్లు పడ్డట్టు సమాచారం



పలిమెల నవంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ గ్రామంలో సుడిగాలి బీభత్సం సృష్టించిన సంఘటన మంగళవారం రోజున చోటుచేసుకుంది. గ్రామస్తులు రైతులు తెలిపిన సమాచారం ప్రకారం పంకెన అటవీ మార్గం నుండి లెంకలగడ్డ పంట పొలాల వైపుగా సాయంకాలం వర్షం పడే ముందు సుడిగాలి ఒక్కసారిగా బీబచ్చం సృష్టించాయని తెలుపుతూ గోదావరి మీదుగా అటవిలో నుండి చెట్లను పడేసుకుంటూ సుడులు తిరుగుతూ పంట చెన్ల వైపుగా వచ్చిందని మొదటగా ఆకుల శ్రీకాంత్ మిర్చిపంట తో పాటు పత్తి పంట వేసిన బండారి భాస్కర్ చెన్ల గుండా పలువురి పంట చెను లోకి వెళ్ళి సుమారు పది ఎకరాల వరకు పంటను నష్టం వాటిల్లిందని తెలిపారు. ఒక మహిళ పంట చెనులో పని చేస్తుండగా గాలికి పైకి ఎగిరిపడిందని తెలిపారు. పంట నష్టాన్ని అధికారులు అంచనావేసి ప్రభుత్వం నుండి రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా

## పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు



పరకాల, నవంబర్ 5, మేదర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని ప్రముఖ పురాతన శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బ్రహ్మశ్రీ జె వెంకటేశ్వర శర్మ, మణిదీప్ శర్మ ల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా నిర్వహిం చారు. ఆలయలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు.



# ఆలయ పునర్నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి

## వనదేవతలకు మొక్కులు
## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
## ఆర్ అండ్ బి ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్



తాడ్వాయి నవంబర్ 05మేజర్ న్యూస్ సూర్య: మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల ఆవరణలో సేపడుతున్న ఆలయ పునర్నిర్మాణ పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ సూచించారు. బుధవారం ఆయన ఆస్మికంగా మేడారంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖ ఇంజనీరింగ్ అధికారులతో, కాంట్రాక్టర్లతో మాట్లాడుతూ గద్దెల ఆవరణలో జరుగుతున్న పనులన్నీ పూర్తి స్థాయిలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పని వివరాలను సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఎన్ని రోజులలో పూర్తి చేస్తారని, ప్రతి ఒక్క పిల్లర్ వద్ద కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఈనెల ఏడవ తారీకు నుంచి 10వ తారీకు వరకు పిల్లర్స్ తో పాటు గ్రానైట్ పనులు పూర్తి చేయాలని సూచించారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడిబందిగా గ్రానైట్ కి సంబంధించిన అధికారులు, పిల్లర్ల నిర్మాణ పనులకు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలన్నారు.13,14 తారీకులలో మంత్రులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి సైతం అభివృద్ధి పనులను



పరిశీలించి ముఖ్యమంత్రి కి నివేదిక సమర్పిస్తారని ఇందులో భాగంగా అధికారులు అప్రమత్తంగా ఉంటూ సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ముందుగా ఆయనకు గిరిజన సంప్రదాయం ప్రకారం పూజారులు డోలు సన్నాయి వాయిద్యాలతో స్వాగతం పలికి అనంతరం అమ్మవార్లకు పసుపు, కుంకుమ సీరె,సారే, పూలు, పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించారు.ఆయన తో పాటు ఇంజనీరింగ్ అధికారుల బృందం స్టోన్ వర్కర్ హరిప్రసాద్, ఆర్ అండ్ బి అధికారి హరిప్రసాద్, డీ ఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం

### నిధులు లేవని దాటవేస్తున్న సంబంధిత అధికారులు
### సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



టేకుమట్ల నవంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని సోమనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు గత పది రోజులుగా తీవ్ర మంచి నీటి సమస్య ఉందని పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించిన సోమనపల్లి గ్రామపంచాయతీలో నిధుల కొరత ఉందని పనులు చేయకుండా దాటవేస్తున్నారని, సోమనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలకు మంచినీరు అందించడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మారేపల్లి మల్లేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా బుధవారం టేకుమట్ల మండల కేంద్రంలో మారేపల్లి మల్లేష్ విడుదల చేసిన ఒక ప్రకటనలో 02-02- 2024 నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైందని అప్పటి నుండి మండలంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి జరగకుండా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, సోమనపల్లి గ్రామపంచాయతీలో గడచిన ఇరవై ఒక్క నెలలో అనేక సమస్యలతో ప్రజల సతమతమవుతున్నారని, ఇట్టి విషయాన్ని సంబంధిత ప్రత్యేక అధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శి కి విన్నవించినప్పటికీ గ్రామపంచాయతీలో నిధుల కొరత ఉందని, పనులను దాటవేస్తున్నారని, సోమనపల్లి దళిత కాలనీలో గత ఆరు నెలలుగా మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలిపోయి నీటి సరఫరా రాకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇట్టి విషయమై సంబంధిత కార్యదర్శి ప్రత్యేక అధికారికి అనేకసార్లు విన్నవించిన పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని, ఇప్పటికైనా సోమనపల్లి గ్రామపంచాయతీ పరిధి లోని సమస్యలు పరిష్కరించాలని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ సంబంధిత ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మారపల్లి కొమురయ్య, జీడి సమ్మయ్య, అంబాల చిన్న సమ్మయ్య, జీడి సృజన, రామ్ యాకూబ్, జీడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు



## ఆలయాభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## చిల్పూర్ గుట్ట ఆలయ ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు

స్టేషన్ ఘనపూర్(చిల్పూర్),నవంబర్ 05 మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొనిశ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమి కావడంతో దేవాలయ ప్రాంగణం భక్తుల తో కిటకిటలాడింది. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు దంపతులు పాల్గొని సత్యనారాయణ వ్రతం చేయడం జరిగింది. సాయంత్రం 6 గంటలకు సహస్ర దీపోత్సవ కార్యక్రమము నిర్వహించారు.



ఈకార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గోలి రాజ శేఖర్, వేముల వెంకటేశ్వర్లు, గనగోని రమేష్, రత్నాకర్ రెడ్డి దంపతులతోపాటు వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి , బి.లక్ష్మీ ప్రసన్న , జూనియర్ అసిస్టెంట్ కె. మోహన్,అర్చకులు బి.రవీం దర్ శర్మ , సౌమిత్రి రంగాచా ర్యులు, కృష్ణమాచార్యులు, భక్తులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు .ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు ఆలయంలో ప్రతి ఏటా ఈ సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని చైర్మన్ పొట్లపల్లి శ్రీధరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో రాబోయే రోజుల్లో ఈ దేవాలయం మరింత అభివృద్ధి జరుగబొతుందన్నారు. అందుకోసం ఎమ్మెల్యే ప్రిన్సిపల్ సెక్రెటరీ తో,కమిషనర్ తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆలయాభివృద్ధికి 5 కోట్లతో మాస్టర్ ప్లాన్ కు ప్రాసెస్ చేయడం జరుగుతుందనిరానున్న రోజుల్లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆలయాభివృద్ధికిఅడుగులు పడతాయని తెలిపారు. వెంకటేశ్వర పల్లె నుంచి చిల్పూర్ మీదుగా వెంకటాద్రిపేట వరకు డబుల్ లైన్ రోడ్డు అలాగే గుట్ట వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ వేయాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే డబుల్ లైన్ రోడ్డుతో పాటు గుట్ట వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ వేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అందుకు ఎమ్మెల్యే కడియంకు చైర్మన్ పొట్లపల్లి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



# మెట్టుగుట్టపై కార్తీక పౌర్ణమి సందర్భంగా మహాన్యాస రుద్రాభిషేకం



కాజీపేట నవంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలం మడికొండ గ్రామంలో దక్షిణ కాశీక ప్రసిద్ధిగాంచిన శ్రీ మెట్టు రామలింగేశ్వర దేవాలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా కార్తీక్ పౌర్ణమి సందర్భంగా రామలింగేశ్వరుడికి పంచామృతాలతో మహన్యాస రుద్రాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి రామలింగేశ్వరుని దర్శించుకుని అభిషేకాలు చేశారు. ప్రదోషకాలంలో ఆకాశదీపం, పల్ల రసాలతో, పంచామృతాలతో, సుగంధ త్రవ్యాంధ్ర లతో మహా రుద్రాభిషేకం, ధాత్రి నారాయణ పూజ, జ్వాలాతోరణం, లక్ష్యం పుష్పార్చన, నీరాజన మంత్రపుష్పం, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజోపచార పూజలు నిర్వహించి పవళింపు సేవ నిర్వహించారు. రామాలయంలో లక్ష తులసి అర్చన, సాలగ్రామ పూజ నిర్వహింపబడింది. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ నెల రోజుల కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా నవంబర్ 8 శనివారం రోజున సంకటహర చతుర్దశి సందర్భంగా శ్రీ విజయగణపతి స్వామి వారికి ప్రదోషకాలంలో ఫల పంచామృతాలతో అభిషేకం నిర్వహించి నీరాజనం, మంత్రపుష్పం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయం కార్య నిర్వహణ అధికారులు కె సునీత, సత్యనారాయణ ఆధ్వర్యంలో అర్చకులు రావిచెడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ నిర్వహించగా ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

## ఎన్ఐటి వరంగల్ లో ఎస్సీ-ఎస్టీ సెల్ కింద

# ఉచిత గేట్ కోచింగ్ తరగతులు




కాజీపేట నవంబర్ ఐదు మేజర్ న్యూస్ (సూర్య) నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) వరంగల్లోని ఎస్సీ-ఎస్టీ సెల్ షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగల వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం ఉచిత గేట్ కోచింగ్ తరగతులను ప్రారంభించింది. కోచింగ్ ప్రోగ్రాం ఎన్ఐటి వరంగల్ విద్యార్థులకు. అలాగే, వరంగల్ మరియు చుట్టుపక్కల ఉన్న ఇతర ఇంజనీరింగ్ కళాశాలలకు, ఇంజనీరింగ్ యొక్క అన్ని శాఖలను కవర్ చేస్తుంది. కోర్సు యొక్క వ్యవధి 8 వారాలు, 17 నవంబర్ 2025 నుండి 9 జనవరి 2026 వరకు ఉంటుంది. గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్) కోసం సిద్ధమవుతున్న ఔత్సాహిక ఇంజనీర్లకు నాణ్యమైన మార్గదర్శకత్వం మరియు మద్దతు అందించడం ఈ చొరవ లక్ష్యం. ఆసక్తి గల అభ్యర్థులు అందించిన మార్గదర్శకాల ప్రకారం నమోదు చేసుకోవచ్చు మరియు తరగతులకు హాజరు కావచ్చు. దరఖాస్తు ఫారమ్, నియమాలు, నిబంధనలు మరియు మరిన్ని వివరాలకోసం నిట్ వరంగల్ వెబ్సైట్లో నోటిఫికేషన్ విభాగం క్రింద ఇక్కడ = https://nitw.ac.in/api/static/files/ GATEClassesUnter SC&ST Cell2025-10-31-17-28-36.పిడిఎఫ్ వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



## మొందా తుఫాన్ కారణంగా పంట నష్టం కలిగిన రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది : వస్కల శంకర్

కాజీపేట నవంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య) హన్మకొండ జిల్లా కాజీపేట మండలం వరదన్నపేట నియోజకవర్గం పరిధిలోని మరికొండ గ్రామంలో వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ వాస్కుల శంకర్ మొందా తుఫాన్ కారణంగా పంటలను కోల్పోయిన కుమారస్వామి అనే రైతు రెండున్నర ఎకరాలలో వరి పంట వేయగా మొందా తుఫాన్ కారణంగా పూర్తిగా నేలమట్టమయి వారి పూర్తిగా దెబ్బతిన్నందున వ్యవసాయ అధికారి (ఏ ఈ ఓ) దండు సంధ్య ను తీసుకొచ్చి రైతు కుమారస్వామి పొలాన్ని ప్రత్యక్షంగా చూపించి వీలైనంత త్వరలో నష్టపోయిన పంటకు పరిహారం ఇప్పించాలని వ్యవసాయ అధికారిని కోరడమైనది. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ వాస్కుల శంకర్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగరాజు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఎన్. హెచ్ ఆర్ జిల్లా అధ్యక్షులుగా సంపత్ రావు

## ఉత్తర్వులు జారీ చేసిన జాతీయ అధ్యక్షులు కెఎస్ జ్యోతిశ్వర్ రెడ్డీ



మల్హర్, నవంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన వీరమనేని సంపత్ రావు నేషనల్ హ్యుమన్ రైట్స్ (ఎన్. హెచ్ ఆర్) భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా నియామకం అయ్యారు. ఈ మేరకు ఎన్. హెచ్ ఆర్ జాతీయ అధ్యక్షులు డాక్టర్. కెఎస్ జ్యోతిశ్వర్ రెడ్డి బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వీరమనేని సంపత్ రావు మాట్లాడుతూ తన పై నమ్మకంతో జిల్లా బాధ్యతలు కట్టబెట్టిన జాతీయ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. అవినీతి రహిత సమాజం కోసం, మానవ హక్కులను రక్షించేందుకు, ప్రజలకు మానవ హక్కుల పై అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# కాళేశ్వర క్షేత్రం లో కార్తీక పౌర్ణమి శోభ

### త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు

కాళేశ్వరం నవంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. తెలంగాణ మహారాష్ట్ర చత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు కాళేశ్వరం క్షేత్రానికి తరలివచ్చారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించి గోదావరి నది మాతకు దీపారాధన పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయంకు చేరుకొని స్వామివారికి అభిషేకం శుభానంద దేవి ఆలయంలో కుంకుమార్చన పూజలు ఉసిరి చెట్టు కింద లక్ష వత్తుల దీపాలు వెలిగించారు. భక్తులకు అనుగుణంగా





దేవస్థానం వారు ఉచిత ప్రసాదల వితరణ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో కాళేశ్వర క్షేత్రం లో కార్తీక పౌర్ణమి శోభ సంతరించుకుంది.ఆలయ పరిసరాలు భక్తుల తో కిటకిటలాడింది. భక్తుల కొరకు మహా అన్నదానొ కార్యక్రమం నిర్వహించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గోదావరి ,ఆలయ పరిసరాల ప్రాంతాలలో వాహన పార్కింగ్ లకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాళేశ్వరం యస్ ఐ జి .తమాషా రెడ్డి తమ సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా పూజల టికెట్లపై, ప్రసాదాల పై సుమారు ఆదాయం 9,45,000 సమకూరినట్టు ఆలయ వర్గాలు తెలిపాయి.





## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం నిర్వహించిన జిడబ్ల్యూఎంసి కార్పోరేటర్ విజయశ్రీ



కాజీపేట నవంబర్ ఐదు మేజర్ న్యూస్ (సూర్య) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రాజాలి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్, రహమత్ నగర్, బోడబండ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ చేత గుర్తుకు ఓటు వేయమని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బంక సరళ, గుంటి స్వప్న, రహమతునిస, మేరీ, వరంగల్ ఫిషరీస్ చైర్మన్ ప్రణయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక సత్యనారాయణ వ్రతం

తరిగొప్పుల నవంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య: కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం నుంచే దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి భక్తులు వేకువ జాము నుంచే దేవాలయాలలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని చెన్నకేశవ ఆలయంలో అర్చకులు చెప్పాలా సతీష్ శర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనేందుకు మండల కేంద్రంతోపాటు చుట్టుపక్కల





గ్రామాలు ప్రజలు పాల్గొని సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. శివాలయంలో అర్చకులు బృంగి శివాజీ హనుమాన్ దేవాలయంలో అర్చకులు బృంగి పరమేశ్వర్ శ్రీ గీతా మందిరంలో సామూహిక దీపాలు వెలిగించే కార్యక్రమాన్ని దేవస్థాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు అన్ని దేవాలయాల వద్ద అర్చకులు మరియు కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు.

# మా బాగోగులు పట్టించుకోవడం లేదు

- ఆర్డీవోకు తల్లిదండ్రుల ఫిర్యాదు
- భూమి పట్టా రద్దు చేయాలని వృద్ధ దంపతుల విజ్ఞప్తి




భీమదేవరపల్లి, నవంబర్ 05(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముత్తారం గ్రామంలో కుమారుడు పట్టెడన్నం కూడా పెట్టడం లేదని వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆర్డిఓ ను కలిసి తాము సంపాదించిన భూమి తమకే తిరిగి పట్టా చేయాలని వేడుకున్నారు. వివరాల్లోకి వెళ్తే మట్టెడ ఆదాం, లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు మట్టెడ రవి, మట్టెడ దేవేందర్ ఉన్నారు. ఆదాం తన పేరుమీద ఉన్న ఐదు ఎకరాల భూమిని ఇటీవల ఇద్దరు కుమారులకు చెరో రెండు ఎకరాల చొప్పున పట్టా చేశాడు. పెద్ద కుమారుడు రవి తల్లిదండ్రుల సేవలో ఉండి వారి బాగోగులు చూసుకుంటుండగా, చిన్న కుమారుడు దేవేందర్ దంపతులు మాత్రం తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తూ వారిని మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాడని వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తట్టుకోలేక ఆదాం, లక్ష్మి దంపతులు హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్‌ను సంప్రదించి చిన్న కుమారుడు దేవేందర్‌పై బుధవారం ఫిర్యాదు చేశారు. తన కొడుకుకు ఇచ్చిన రెండు ఎకరాల భూమి పట్టాను రద్దు చేసి తిరిగి తమకే పట్టా చెయ్యాలని వారు అభ్యర్థించారు. ఫిర్యాదు స్వీకరించిన ఆర్డీవో రాథోడ్ రమేష్ మాట్లాడుతూ "విషయంపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామికి వెండి పాత్ర బహుకరణ

- 18వేల రూపాయల విలువ చేసే వెండి పాత్రను అందజేసిన కోడి కవిత కృష్ణ దంపతులు



నర్సింహులపేట,నవంబర్05 సూర్య మేజర్ న్యూస్.కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండల కేంద్రానికి చెందిన కోడి కవిత కృష్ణ దంపతులు స్వామి వారికి రూ.18 వేల విలువగల వెండి పాత్రను బహు కరించారు.ఆలయ ప్రధాన అర్చకులు దేవేంద్ర శర్మకు అంద జేశారు.అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. భక్తులు కోరిన కోరికలు శ్రీ రాజరాజేశ్వర స్వామి నెరవేరుస్తారని దేవేంద్ర శర్మ అన్నారు.ఈ కార్యక్రమంలో సేవా సభ్యులు చౌడారపు శ్రీనివాస్, కొండ్రెడ్డి కాంతి రెడ్డి,కొండబత్తిని రవికుమార్,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ లు బొల్లం రమేష్ బాబు, మంచినీళ్ల లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల పొలం బాట



నర్సింహుల పేట నవంబర్ 05 సూర్య మేజర్ న్యూస్ విద్యుత్ అధికారుల పొలం బాట. మండలంలోని విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం బొజ్జన్నపేట గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నర్సింహుల పేట ఏఈ పాండు మాట్లాడుతూ రైతులకు విద్యుత్ ప్రమాదాల గురించి మరియు భద్రతల గురించి వివరిస్తూ మీ యొక్క పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లైన్లు మరియు కరెంటు పోల్లు అలాగే కరెంటు ప్రవహించే ఎటువంటి వైరు (లైన్) తెగిపడిన, ట్రాన్స్ఫార్మర్లపై వద్ద ఫీజులు పోయిన మీ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరని ఆయన కోరారు.మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది కనుక ఎటువంటి అంతరాయం కలిగిన మీరు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరని విద్యుత్ శాఖ వారు రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు సహకరించగలరని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ పాండు, లైన్ ఇన్స్పెక్టర్ కిషన్, లైన్ మెన్ చలమయ్య మరియు సిబ్బంది శ్రీను,సుధాకర్, వెంకన్న తదితరులు విద్యుత్ శాఖ సిబ్బంది రైతులు బానోత్ రాజు, రవీందర్, బానోత్ హత్తి రామ్ పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ సభను
# జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ



బయ్యారం మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 5 : అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా నవంబర్ 6 న బయ్యారంలో జరిగే సంస్కరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం బయ్యారం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ఈ దేశంలో అసమానతలు పోవాలని నాక్సల్బరి శ్రీకాకుళ రైతాంగ సాయుధ పోరాటం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం,గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలను ఎంతోమంది తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని ఆయన అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు నిండాయి. కానీ పేద ప్రజల బ్రతుకులు ఇంకా పేదవారిగానే బ్రతుకుతున్న స్థితి ఉంది.పాలకుల విధానాల వల్ల కోటీశ్వరులకు దేశ సంపద దోచిపెడుతున్నారు.ఇలాంటి అసమానతలు పోవాలని లక్ష్యంతో 1969 విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించింది.నాటి నుండి నేటి వరకు ప్రజల కోసం రాజ్య హింస, మాఫియా ముఠా చేతిలో అనారోగ్యంతో అమరత్వం పొందారనీ ఆయన అన్నారు.వారి ఆశయాలను మునుముందుకు తీసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం వీరభద్రం, నేతకాని రాకేష్,ఏపూరి వీరభద్రం,యాకూబ్ పాషా, మంగీలాల్, కొదుమూరి నాగేశ్వరరావు, యుగంధర్, ఐలయ్య, మునీందర్,శేషు, మురళి,సుధాకర్,శ్రీను,వెంకన్న, పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



నెల్లికుదురు నవంబర్ 5 మేజర్ న్యూస్(సూర్య) ఆర్థిక పరిస్థితి బాలేదని తీవ్ర మనస్థాపానికి గురై వ్యక్తి పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. బుధవారం ఎస్సై రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వావిలాల గ్రామానికి చెందినహెచ్ అంజలికుమారుడు నరేందర్(19) బ్రతుకు తెరువు కోసం హైదరాబాదులో పని చేస్తున్నాడని తమ కుటుంబ పరిస్థితి బాలేదని పదేపదే బాధపడేవాడని అదే క్రమంలో నవంబర్ మూడవ తేదీన హైదరాబాద్ నుండి రావిరాలకు వచ్చి ఆలేరు స్టేజి వద్దఆగి పురుగుల మందు తాగానని కుటుంబ సభ్యులకు చెప్పడంతో వెంటనేఘటన స్థలానికి చేరుకొనిఏరియా ఆసుపత్రికి తరలించారని,చికిత్సపొందుతూ నాలుగవతేదీన రాత్రి9 గంటల సమయంలో మృతి చెందాడని తెలిపారు.

# బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

- ఖబర్దార్ కాంగ్రెస్ గుండాల్లారా
- రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజాపాలన కాదు రాక్షస పాలన



బయ్యారం, నవంబర్ మేజర్ న్యూస్ సూర్య 5. మణుగూరు బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసి సామాగ్రిని తగలబెట్టి బిఆర్ఎస్ కార్యకర్తలను తీవ్రంగా గాయపరిచిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్టు చేసి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ బయ్యారం టౌన్ యూత్ అధ్యక్షులు కీర్తి ఉదయ్ అన్నారు.ప్రజాస్వామ్యంలో దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలే తప్ప,ఇలాంటి నీతిమాలిన చర్యలు మానుకోవాలని,రేగ కాంతారావును రాజకీయంగా ఎదుర్కోలేని దమ్ము లేని నాయకులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలను భయభ్రాంతులను చేయాలనుకుంటే ఒక్కొక్క బిఆర్ఎస్ కార్యకర్త అగ్గి కాగడాల మారి ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తామని బిఆర్ఎస్ బయ్యారం టౌన్ యూత్ అధ్యక్షులు కీర్తి ఉదయ్ తో పాటు నీలారపు సంపత్ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొని హెచ్చరించారు.

# విద్యార్థినిలకు ట్రంకు బాక్సుల పంపిణీ



ప్రిన్సిపాల్ తమ్మీ దిలీప్ కుమార్ మాట్లాడుతూ గంట రవీందర్ గతంలో పాఠశాలకు మైక్ సెట్ మరియు పిల్లల తల్లిదండ్రులు కూర్చోడానికి సిమెంట్ బల్లలు అందించి పాఠశాలకు అందించిన సహకారంమర్చిపోలేము అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు గంట రవీందర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

కొడకండ్ల,నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల టి జి ఆర్ ఎస్ గురుకుల విద్యార్థినులకు మహాత్మా హెల్పింగ్ హ్యాండ్ వారిచే ట్రంక్ పెట్టెల పంపిణీజనగామ జిల్లా కొడకండ్ల లోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థినులకు మహాత్మా హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకుడు శ్రీ గంట రవీందర్ మరియు జె యన్ టి యు (హైదరాబాద్) వారి సహకారం తో ట్రంక్ పెట్టెలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా



# జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ ఆధ్వర్యంలో

# మహా అన్నదాన కార్యక్రమం



జనగామ టౌన్ నవంబర్ 5మేజర్ న్యూస్ సూర్య : జనగామ పట్టణంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ ఆధ్వర్యంలోప్రత్యేక పూజ మహా అన్నదాన కార్యక్రమం జనగామ జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ ఛైర్మెన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ దంపతులు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లోని 14 వ వార్డ్ లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారికి పంచా భిషేకాలు, వడమాలలు, తమల పాకులతో అర్చనలు, అన్నప్రసాదాలు, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మెన్ దుసరి ధనలక్ష్మి మాట్లాడు తున్నావ్ కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈరోజు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అలాగే మహా అన్నదాన కార్యక్రమం చేపట్టమని, పండగంటే అందరు ఒక చోట చేరి వేడుకలు జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని, వార్డ్ అభివృద్ధికు అలాగే ప్రజల ఇబ్బందులు ఎప్పటి కప్పుడు తెలుసుకుంటూ ప్రజా సేవ చేయడమే తమ ఉద్దేశం అని అన్నారు, అలాగే తమ జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యం సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, రాబోయే రోజుల లో కూడా వార్డు ప్రజల కోసం సేవాకార్యక్రమాలు చేస్తామని అన్నారు.

# మంత్రి అజారుద్దీన్‌ను మర్యాదగాపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఇనుగుర్తి, నవంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అజారుద్దీన్ కు మైనార్టీల సంక్షేమం, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖలు కేటాయించడంతో ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన షేక్ తాజుద్దీన్ ఖాన్ బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలని షేక్ తాజుద్దీన్ ఖాన్ ఈ సందర్భంగా మంత్రిని కోరారు.

# మాజీ మంత్రి హరీష్ రావుకు బానోత్ హరిప్రియ దంపతుల పరామర్శ



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 5. తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ గత కొద్దిరోజుల క్రితం కన్నుమూశారని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ దంపతులు బుధవారం హైదరాబాదులోని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. పరామర్శి ంచిన వారిలో బయ్యారం మండల అధ్యక్షులు తాత గణేష్, ఉపాధ్యక్షులు బానోత్ మురళి కృష్ణ,గంట రాము,రాయల రాజేష్,ఇర్ప రాజేష్ ఉన్నారు.

# త్వరలో అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం


- కమ్యూనిస్టు పార్టీల నాయకుల హర్షం




కేసముద్రం,నవంబర్ 5: కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్ అమీనాపురం, ధన్నసరి, సబ్ స్టేషన్ తండ గ్రామపంచాయతీలతో కలిసి కేసముద్రం మున్సిపాలిటీ ఏర్పాటు కాగా చేపట్టిన అభివృద్ధి పనిలో భాగంగా ఓ పక్క రోడ్డు వెడల్పు కార్యక్రమం కొనసాగుతుండగా మరోవైపు రైల్వే ట్రాక్ కింద అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించడం పట్ల కమ్యూనిస్టు పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండలానికి అండర్ బ్రిడ్జి సాంక్షన్ కావడానికి కృషి చేసిన వారికి బుధవారం ఏర్పాటుచేసిన కమ్యూనిస్టు పార్టీల నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కమ్యూనిస్టు పార్టీల నాయకులు మార్తినేని పాపారావు, చొప్పరి శేఖర్, ఆవుల కట్టయ్య, శివారపు శ్రీధర్, మోడెం వెంకటేశ్వర్లు,మరిపెల్లి మొగిలి, నీరుటి జలంధర్, జాటోత్ బిచ్చ నాయక్ మడత నారాయణ,సంద వెంకన్న, బిక్షం, పాల్గొన్నారు.

# రోడ్డు పనులు ప్రారంభించాలని సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో





## - మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న

కేసముద్రం,నవంబర్ 5: కేసముద్రం మండలం, తాళ్లపూసపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసిన రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించాలని, నిర్మాణం పూర్తి చేయాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో రాస్తారోకో నిర్వహించి ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ..08 అక్టోబర్ 2023 న తాళ్లపూస పెల్లి ఎరుకల బజార్ నుండి వావిలాలకు, తాళ్ల పూస పెల్లి గ్రామపంచాయతీ నుండి అంబేద్కర్ కాలనీ వయా పెద్ద చెరువు కట్ట నుండి కొత్తూరు రోడ్డు కు ఐదు కోట్ల రూపాయలు నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారని,రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ పనులలో పురోగతి లేదని, ఎరుకల బజార్ నుండి వావిలాలకు కంకర పోశారు వదిలేశారని, రైతులు, పశు వులు,వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని, అంబేద్కర్ నగర్ నుండి కొత్తూరు రోడ్డుకు పోయే పాత దారి వర్షానికి పెద్ద చెరువు కట్ట కింద కొట్టుకుపోయిందని, రైతుల వ్యవసాయ పనులకు ట్రాక్టర్లు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని, తక్షణమే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పనులు ప్రారంభించుకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని గొడిశాల వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి మాదా శ్రీనివాస్, తులసి మొగ్గ శేఖర్,తులసి మొగ్గ వెంకన్న,జాన్పాటి జ్యోతి, మయ్య మహేందర్,మల్లెల సుగుణమ్మ,మేకల భద్రమ్మ,నాగుల వెంకన్న, బత్తుల చిన వెంకటయ్య, పొన్నాల ఉపేందర్, బుద్ధారపు నాగన్న, భద్రయ్య పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు







దంతాలపల్లి, నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు కుటుంబ సమేతంగా ఇళ్ల ముందు దేవాలయాల వద్ద నునే దీపాలు వెలిగిస్తూ దీపారాధన చేశారు.గంగా స్నానాలు,దీపారాధన, శివరాధనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.పెద్దముప్పారం గ్రామంలో కొలువై ఉన్న పురాతన దేవాలయం శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు రమణ శర్మ, పవన్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి విశేషమైన అలంకరణ అభిషేకాలు పూజలు చేశారు.ఓం నమః శివాయ హర హర మహాదేవ నినాదాలతో దేవాలయాలు మార్మోగాయి.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నదానం





ఇనుగుర్తి, నవంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య): కార్తీక పౌర్ణమి సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వజనపల్లి శ్రీధర్ కవిత దంపతుల ఆధ్వర్యంలో పూజలు ముగిసిన అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు భక్తులు పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరు కెరటం నల్ల నరసింహులు

## - వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరు కెరటం కామ్రేడు నల్ల నర్సింహులు

## - పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు మాచర్ల సారయ్య



పాలకుర్తి నవంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య) వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరు కెరటం కామ్రేడు నల్ల నర్సింహులు అని పద్మశాల సంఘం మండల అధ్యక్షులు మాచర్ల సారయ్య అన్నారు.బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో నల్ల నర్సింహులు వర్ధంతిని పురస్కరించుకొని వారి కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సారయ్య పాల్గొని మాట్లాడుతూ విప్లవాల పురిటి గడ్డ జనగామ ప్రాంతంలో అల్పెరుగని సాయుధ పోరాటం నిర్వహించిన నిప్పుకణం అని అన్నారు. బాంచన్ దొర నీ కాల్ మొక్కుతా అనే బానిస బతుకుల వద్దని వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం మనోధైర్యాన్ని నింపిన దిశాలి అని అన్నారు.విష్ణు రాపాక రామచంద్ర రెడ్డి ని గడగడ లాడించిన విప్లవ వీర కిశోరం నల్ల నరసింహులు అని బహుజనుల బాగు కొరకు బతుకు పోరుచేసి పీడత ప్రజలకు అండగా ఉన్నారని వారి స్ఫూర్తి నేటి దేశానికి ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవసాని కృపాకర్, కూరపాటి సుదర్శన్, శ్రీరామ్ సుధాకర్, బిట్ల రాం ప్రభాకర్, పోగు వాసుదేవ్, పోగు రుసెంద్రం, శ్రీరామ వెంకటేశ్వర్లు, బైరు భార్గవ్, వైట్ల రామ్మూర్తి, మార్గం సారంగపాణి, రాపోలు సత్యనారాయణ, పోగు బాల రావు తదితరులు పాల్గొన్నారు.

# నల్లనరసింహులు 32వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బిసి జేపిసి నాయకులు



జనగామ టౌన్ నవంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా దేవరప్పులమండలం కడవెండి గ్రామంలో బీసీ జేఏసీ జనగామ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు విప్లవకారుడు నల్ల నరసింహులు 32వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన బీసీ జేఏసీ జనగామ జిల్లా నాయకులు దూడల సిద్దయ్య గౌడ్, జాయ మల్లేష్ కురుమ, డాక్టర్ మాచర్ల బిక్షపతి,మాట్లాడుతూ "తెలంగాణలో రైతాంగ హక్కుల కోసం ప్రాణాలు అర్పించిన నల్ల నరసింహులు బీసీల గౌరవం, రైతు హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పోరాడిన మహానుభావుడు. ఆయన చూపిన మార్గం ఈరోజు యువతకు స్ఫూర్తిదాయకం. బీసీల ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం నల్ల నరసింహులు త్యాగాలు మరువరాని అధ్యాయాలు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కొలిపాక నరసింహులు, సంగి వెంకన్న, దొడ్డి భిక్షపతి, బెల్లి సోమయ్య, నల్ల వీరస్వామి, బిట్ల రామచోక్కం, రేషపెల్లి కృష్ణ మూర్తి, మేడవేని సోమయ్య, కొంగళ్ళ యాకయ్య, సోమేష్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గెరిల్లా యోధుడు నల్ల నర్సింహులు

- సాయుధ పోరాటంలో కీలక పాత్ర
- టైగర్ ఆఫ్ ది తెలంగాణగా గుర్తింపు పొందిన నాయకుడు
- నర్సింహులు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలి
- సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా



పాలకుర్తి అక్టోబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య) : వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు గెరిల్లా యుద్ధ నాయకుడు, కామ్రేడ్ నల్ల నరసింహులు మహోన్నత పోరాటానికి నాయకత్వం వహించిన గొప్ప నాయకుడని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నల్ల నరసింహులు విగ్రహానికి సిపిఐ (ఎంఎల్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య పాల్గొని మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, ఎట్టి చాకిరి విముక్తి కోసం.. సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నల్ల నర్సింహులు గొప్ప పాత్ర నిర్వహించారని, ఆ పోరాటానికి ఈ ప్రాంతంలో నాయకత్వం వహించాడని ఆయన సేవలను కొనియాడారు. దోపిడీకి గురవుతున్న ప్రజలను సమీకరించి దళాలను నిర్మాణం చేసి, మిలటరీ సైన్యాలను పోలీసు బలగాలను, భూస్వామ్య శక్తులను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. నల్ల నరసింహులు ధైర్యసహసాలతో ఉద్యమాన్ని నిర్మించి శత్రువులకు సింహ స్వప్నంగా మారారని అన్నారు. విస్నూరు దేశ్ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి, ఆయన తల్లి జానమ్మ దొరసాని ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కల్పించి పెద్ద ఎత్తున పోరాటాలు చేశారన్నారు. ఆంధ్ర మహాసభ అందించిన చైతన్యంతో కమ్యూనిస్టు పార్టీ సారథ్యంలో ఆనాడు యువకుడిగా ఉన్న నరసింహులు పోరాటాలను ఉదృతం చేశాడని, దీంతో నరసింహులను, ఎర్రమ రెడ్డి మోహన్ రెడ్డి లను చంపించే కుట్రలకు భూస్వామ్య శక్తులు పాల్పడ్డాయని, ఆ క్రమంలో గ్రామంలో జరిగిన నిరసన ప్రదర్శనలో దొడ్డి కొమరయ్య వీరమరణం పొందారని అన్నారు. ఆధిపత్య శక్తులను ఎదిరించిన గొప్ప నాయకుడు నల్ల నర్సింహులు అని, ఆయన పోరాట స్ఫూర్తి మార్గదర్శకమని తెలిపారు. గెరిల్లా పోరాటంలో అరెస్టు కాబడిన నరసింహులు జైలు జీవితం అనుభవించాడని, పోలీసు ఉన్నతాధికారులచే టైగర్ ఆఫ్ ది తెలంగాణ అని పిలిపించుకున్నారని, అది ఆయనకు దక్కిన అరుదైన గౌరవం అని తెలిపారు. నరసింహులుతోపాటు ఆయన సతీమణి వజ్రమ్మ దంపతులిద్దరూ ఆనాటి మహత్తర పోరాటంలో ముందున్నారని, అశేషమైన త్యాగాలు చేసి ఉద్యమాన్ని బలంగా నిర్మించారని తెలిపారు. ఈ ప్రాంతంలో వేలాది ఎకరాల భూముల్ని నిరుపేదలకు ఎర్రజెండా నాయకత్వంలో పంపిణీ చేశారని, గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేశారని, ఆనాటి ప్రభుత్వం వేసిన ఉరిశిక్షను ప్రజా ఉద్యమాలతో రద్దు చేశారని తెలిపారు. పోరాట విరమణ అనంతరం వారి కుటుంబం ప్రజలతో మమేకమై ఉందని, ప్రజలు ఆదరించారని.. ప్రజల్లో గుర్తింపు పొందిన నాయకులని వెల్లడించారు. నల్ల నరసింహులు చెన్నూరు అసెంబ్లీకి పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారని, కడవెండి గ్రామంలో వజ్రమ్మ సర్పంచ్ గా పనిచేసిందని, తుది శ్వాస విడిచే వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారని అన్నారు. వారి ఉద్యమ స్ఫూర్తిని నేటితరం కొనసాగించాలని పిలుపునిచ్చారు. దేశం వ్యాప్తంగా మతోన్మాద శక్తుల ప్రమాదం పెరిగిందని, ఫాసిజం పడగ నీడలో ప్రజలు జీవనం సాగిస్తున్నారని వారు అన్నారు. ఫాసిజాన్ని ఎదుర్కొనేందుకు విప్లవశక్తులు, లౌకిక ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు శరణ్యమని, మహోన్నత పోరాటాల నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని పేర్కొన్నారు. ఆనాటి పోరాటంలో లేని మతతత్వశక్తులు తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్నారని, వారు ఎన్ని కుట్రలు పండిన వాస్తవ చరిత్ర మాత్రం సాయుధ పోరును నడిపిన చరిత్ర కమ్యూనిస్టులు దేనని పునరుద్ఘటించారు. ఆ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే అని, ప్రజలే చరిత్ర నిర్మాతలని గుర్తు చేశారు. సాయిధ పోరాటానికి నాంది పలికిన పాలకుర్తి గడ్డ సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదని, సామాజిక న్యాయం అందని ద్రాక్షగా మారిందని, ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్నేళ్ల పరిపాలనలో ఆధిపత్యశక్తులే పరిపాలన చేశాయని, అణగారిన వర్గాలకు అన్యాయం జరిగిందని వాస్తవాలను ప్రజలు గ్రహించాలని కోరారు. ఈ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పోరాడుతుందని, ఈ ప్రాంతంలో పార్టీని బలోపేతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతోజు రజిత, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు, మండల నాయకులు గ్యార రాజు, తూర్పాటి సారయ్య, గాయాల బాబు, నర్సయ్య, కోతి సుధాకర్, రవి వర్మ, క్రాంతి పాల్గొన్నారు.

# జనసమూహంలో ఎదల్ల జన్మదిన వేడుకలు

## - కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

నెల్లికుదురు,నవంబర్,5 మేజర్ న్యూస్ (సూర్య) అన్న మీవెంట మీము ఉన్నాము అంటూ జనసమూహంలో ఘనంగా జన్మదిన వేడుకలను జరిపారు. బుధవారం మండలంలోని పార్వతమ్మ గూడెం గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి జన్మదిన వేడుకలను జన సమూహంలోగ్రామగ్రామాల నాయకులు అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి పటాసులు పేల్చి శాలువాలతో సత్కరించిబొకేలుఅందజేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అంతకుమునుపు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో జన్మదినం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల నాయకులు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.





# భారీ సంఖ్యలో భక్తుల అయ్యప్ప మాలధారణ





కేసముద్రం,నవంబర్ 5: కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర దేవాలయంలో ఆలయ ప్రధాన తాంత్రిక వర్యులు బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి చేతుల మీదగా సుమారు 250 మంది భక్తులు అయ్యప్ప మాల ధారణ కావించారు. కేసముద్రం, నెక్కొండ నెల్లికుదురు మండలాల లోని అలంకాని పేట, కోరుకొండ పల్లి, రెడ్యా నాయక్ తండ, బొల్లి కొండ, బిచ్చా నాయక్ తండ, నారాయణపురం, చిన్న కొరుపోలు, గోవిందాపురం, ఆలేరు, ఎన్టీఆర్ నగర్, రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు భక్తులు అయ్యప్ప మాల ధారణ చేసినట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. కాగా తెలంగాణ రాష్ట్రంలోనే శ్రీ యంత్రయుత ఏకశిలా పదీనిట్టాంబడి కలిగి రాష్ట్రస్థాయిలో కేసముద్రం అయ్యప్ప స్వామి దేవాలయం గుర్తింపు పొందడం వల్ల ఈ సంవత్సరం దేవాలయంలో మాల ధారణ చేసే భక్తుల సంఖ్య భారీ స్థాయిలో పెరిగే అవకాశం ఉందని ఆలయ కమిటీ బాధ్యులు వోలం చంద్రశేఖర్, పోలేపల్లి యాకూబ్ రెడ్డి, బోగోజు నాగేశ్వర చారి తెలిపారు.

# మంత్రి అజారుద్దీన్‌ను మర్యాదగాపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఇనుగుర్తి, నవంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అజారుద్దీన్ కు మైనార్టీల సంక్షేమం, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖలు కేటాయించడంతో ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన షేక్ తాజుద్దీన్ ఖాన్ బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలని షేక్ తాజుద్దీన్ ఖాన్ ఈ సందర్భంగా మంత్రిని కోరారు.

# భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు



కొడకండ్ల,నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) : హిందువుల కు అతి ముఖ్యమైన పండుగలో కార్తీక పౌర్ణమి ప్రముఖ్యత గొప్పది బుధవారం రోజున 365దీపాలు వెలిగిస్తే సంవత్సరం లో ఏ ఒక్క రోజు ఇంట్లో దీపం వెలగించక పోయిన పుణ్యం లబిస్తుందనీ, కార్తీక పౌర్ణమి రోజున లక్ష్మి దేవిని, నారాయణుడిని, శివుడినీ పూజిస్తే విశేష పలితాలు లబిస్తాయనీ, బుధవారం నాడు దేవ దీపావళి అని చెప్పుతారు. మండలం లో ఏడునూతుల గ్రామంలో వేణు గోపాల స్వామి దేవాలయం లో, లక్ష్మక్కపల్లి రామా ఆంజనేయ స్వామి దేవాలయం లో మండల కేంద్రంలో మహాదేవాలయం శివాలయం లో, రామలింగేశ్వర స్వామి ఆలయంలో రామవరం లో రామాలయం లో భక్తులు మహిళా లు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు రాత్రి సమయంలో ఆలయంలో ప్రత్యేకం దీపాలను, విధ్యుత్ దీపాలను వెలిగించి సుందీకరణ చేసారు.

# మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాంమోహన్ రెడ్డి



పాలకుర్తి నవంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య) : మొంథా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం తక్షణమే స్పందించి అధికారులను క్షేత్ర స్థాయిలో పర్యటింపజేసి రైతులను పరామర్శించి రైతులను ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి కోరారు.బుధవారం పాలకుర్తి మండల కేంద్రము లోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో బీజేపీ పాలకుర్తి మండల అధ్యక్షుడు మారం రవికుమార్ సభాధ్యక్షత మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా రైతాంగాన్ని నిండా ముంచింది అని,ఆరుగాలం కష్టించి రాత్రనక పగలనక పండించిన పంట తీరా చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు రైతులను దారుణంగా దెబ్బ తీశాయని,మొంథా తుఫాన్ వల్ల రైతులు అన్ని విధాలా తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు నష్టపరిహారం ప్రకటించడం సరికాదని అవి రైతులకు ఏమూలకూ సరిపోవని, జరిగిన నష్టం చాలా పెద్దదని ఎకరాకు యాభై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.పాలకుర్తి నియోజకవర్గంలో రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో బిజీబిజీగా ఉంది అని,ఇది చాలా దుర్మార్గం అని నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి రైతాంగం సిద్ధం గా ఉన్నారని ఆయన తెలిపారు.మొంథా తుఫాను కారణంగా జరిగిన నష్టాన్ని బీజేపీ రాష్ట్ర నాయకత్వం మరియు కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి మరియు బండి సంజయ్ గారల సహాయం తో ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జాతీయ విపత్తుగా భావించి రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేసి రైతులకు అందుబాటులో తీసుకురావాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని తిరగనివ్వబోమని ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.రాబోయే రోజుల్లో పాలకుర్తి నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకొంటూ ప్రజల పక్షాన నిలబడి పోరుబాట పడుతామని, ప్రజా ఉద్యమాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో , జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, ఎస్టీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ ధరావత్ శ్రీనివాస్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు లకావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పరాక్రమములో అభిమన్యుడు దక్షతలో ధనుంజయుడు నల్ల నరసింహులు

## - తెలంగాణ సాయుధ పోరాటానికి కేంద్ర బిందువు నల్ల నరసింహులు
## - కడవెండిలో నల్ల నర్సింహులు 32వ వర్ధంతి

దేవరుప్పుల నవంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య): అణచివేత, దోపిడీ, బానిసత్వం నిండిన నిజాం రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన పోరాటయోధుడు నల్ల నర్సింహులు అని బీసీ జేఏసీ జనగామ జిల్లా నాయకులు దూడల సిద్ధయ్య గౌడ్ జయా మల్లేష్ కురుమ డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్ అన్నారు. బుధవారం నల్ల నరసింహులు 32వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన స్వగ్రామం కడవెండిలో వారి స్మారక స్థూపానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయన జీవితం ప్రజాస్వాతంత్ర్యం కోసం అహర్నిశలు నడిచిన త్యాగయాత్ర ప్రజల విముక్తి కోసం శస్త్రం ఎత్తి న్యాయం కోసం గొంతుఎత్తిన ఆ ధీరుని పోరాట చరిత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గాథలో ఒక అజేయ అధ్యాయమని 1940 దశకంలో తెలంగాణ ప్రజల జీవితం దుర్భరంగా ఉండేదని భూస్వాములు దేశముఖ్‌లు సర్దేశ్‌ముఖ్‌లు దేశాయిలు రజాకార్లు కలిసి ప్రజలపై అమానుష దోపిడీ సాగించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పోరాటం సాగించాడని అన్నారు. బీసీల ఆత్మగౌరవం రైతు హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పోరాడిన మహనుభావుడు అని అన్నారు. రైతులు తమ కష్టార్జిత పంటను భూస్వాముల కడుపు నింపేందుకు మాత్రమే పండించేవారని నిజాం పాలనలోని 7430 గ్రామాలు ప్రైవేటు వ్యక్తుల అజమాయిషీ కింద ఉండగా, రైతు కేవలం కూలీగా, బానిసగా మిగిలిపోయాడు. ఈ అన్యాయ వ్యవస్థకు వ్యతిరేకంగా పెల్లుబికిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రజాచరిత్రలో గొప్ప మైలురాయి అయిందని ఈ మహా సమరానికి దళ నాయకుడిగా ముందుండి పోరాడిన యోధుడు నల్ల నరసింహులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొలిపాక నరసింహులు సంగి వెంకన్న దొడ్డి బిక్షపతి బెల్లి సోమయ్య నల్ల వీరస్వామి బిల్ల రామచొక్కం రేషపల్లి కృష్ణమూర్తి మేడవేణి సోమయ్య కొంగళ్ల యాకయ్య సోమేశ్ ఉప్పలయ్య గ్రామ ఉద్యమకారులు పాల్గొన్నారు.




# త్వరలో రైతులకు యూరియా కార్డ్



ఇనుగుర్తి, నవంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ఎరువుల డీలర్లతో మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్ నాయక్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్ ఆరంభమవుతుండటంతో రైతులకు అన్ని రకాల విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు.విత్తనాలు ఎరువులు పురుగుమందులు ఏది అమ్మిన రైతులకు బిల్లు ఇవ్వడమే కాకుండా రైతు సంతకం కూడా తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కంపెనీల యొక్క ప్రిన్సిపుల్ సర్టిఫికెట్స్, స్టాక్ బోర్డు తప్పనిసరిగా ఉండాలన్నారు.యాసంగి పంటకు యూరియా కొరతను తగ్గించేందుకు జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక కార్యక్రమానికి స్వీకారం చుట్టిందన్నారు.త్వరలోనే రైతులకు యూరియా కార్డును ఇస్తామని ఇకనుండి రైతులందరూ ఆ కార్డు ద్వారానే యూరియా బస్తాలను తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క రైతుకు యూరియా కార్డును ఇస్తామని ఈ విషయంలో రైతులు అధైర్య పడొద్దని అన్నారు.మండలంలోని సొసైటి,ప్రైవేటు దుకాణాలలో ఎరువుల నిల్వలు,యూరియా అమ్మకాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ వ్యవసాయ,పోలీస్,రెవెన్యూ శాఖ,టాక్స్ ఫోర్స్ అధికారులు సంయుక్తంగా తనిఖీలను నిర్వహిస్తుందన్నారు.పకడ్బందిగా స్టాక్ రిజిస్టర్ ప్రకారం ఈ పాస్ మిషన్ లో పొందుపరిచి తప్పనిసరిగా రైతులకు బిల్లులు ఇవ్వాలన్నారు.యాసంగి పంటకు సంబంధించి యూరియా కృతిమ కొరత ఏర్పడకుండా డీలర్లు సహకరించాలన్నారు.

# ఘనంగా కార్తీక దీపారాధన మహోత్సవం

## - భక్తులతో కిక్కిరిసిన పంచకూట శివాలయం







ఆత్మకూరు నవంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచకూట శివాలయంలో ఇటీవల పునఃనిర్మాణం అనంతరం నిర్వహించిన రెండవ వార్షిక కార్తీకదీపోత్సవం ఘనంగా జరిగింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం వేళ నుంచే ఆలయ పరిసరాలు భక్తుల రద్దీతో మహిళల దీపాలతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.సూర్యోదయముకు పూర్వం నుంచే మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ శైలిలో దీపాలతో హరహర శివశంభో నినాదాలతో పాల్గొని, దీపారా ధనను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఆవరణలో వేలాది దీపాలు వెలుగులు విరజిమ్ముతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని అలంకరిం చాయి. పంచకూట శివాలయం పునఃనిర్మాణం తరువాత ఈ కార్తీక దీపోత్సవం భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా జరగడం మనందరికీ ఆనందదాయకంగా కొనసా గింది.సాయంత్రం సమయంలో ప్రత్యేక పూజలు, భజనలు, సత్సంగాలు నిర్వహించగా, భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని వేడుకలను ఆధ్యాత్మికోత్సవంగా భక్తి అనుభూతిగా తిలకించారు.

## మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న

# టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కొత్తగూడ మండల అధ్యక్షులు

**- ఎస్. కె "సల్మాన్ పాషా "**

కొత్తగూడ నవంబర్ 05 (మేజర్ న్యూస్ (సూర్య) : మతం అనేది మనిషిని విడదీయడం కోసం కాదు, ప్రేమతో కలిపి ఉంచడం కోసం అని చెప్పే సత్యాన్ని మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలానికి చెందిన ఐజేయు, జర్నలిస్ట్ యూనియన్,మండలాధ్యక్షుడు సల్మాన్ పాషా తన సేవా కార్యక్రమాల ద్వారా నిరూపిస్తున్నారు.మత సామరస్యం మరియు మనవత్వానికి నిలువెత్తు నిదర్శనం అయిన సల్మాన్ పాషా గత నాలుగేళ్లుగా ప్రతి కార్తీక పౌర్ణమి నాడు సల్మాన్ పాషా అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష ఏర్పాటు చేస్తున్నారు.ఈ సందర్భంగా కార్తీక పౌర్ణమి బుధవారం రోజున గాంధీనగర్ గ్రామంలో గురు స్వామి యాదగిరి గోవర్ధన్ కుటీరంలో ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమంలో ఆయన స్వయంగా భక్తులకు ఆహారం, నీరు, అవసరమైన వసతులు అందిస్తూ మత సామరస్యానికి అద్భుతమైన ఉదాహరణగానిలుస్తున్నారు.ఈ సందర్భంగా స్థానిక అయ్యప్ప గురుస్వామి యాదగిరి గోవర్ధన్, సల్మాన్ పాషా ను ఆశీర్వదిస్తూ, మత సామరస్యానికి ఆయన చేస్తున్న సేవను ప్రశంసించారు. "ఇలాంటి యువకులు సమాజానికి ఆదర్శం" అని గురుస్వామి అభినందించారు.సల్మాన్ చేస్తున్న సేవాభావాన్ని అయ్యప్ప స్వాములు మెచ్చుకొని, ఆయనను మత సామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా కొని ఆడుతూ నిండు మనసుతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి గోవర్ధన్ తో పాటు వాసం వీరస్వామి, వాసం సురేష్, అజ్మీరా రమేష్, గంగిశెట్టి రాకేష్ వర్మ, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.





# ఆకాశదీపంతో అంబరాన్నంటిన సంబరాలు


**– శివనామస్మరణతో మారుమోగిన శివాలయం**



నెల్లికుదురు,నవంబర్5,మేజర్ న్యూస్(సూర్య) మండలకేంద్రంలోకార్తీక పౌర్ణమి బుధవారం పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శివాలయంలో అర్చకులు వెలకూచి వెంకన్న చంద్ర ప్రకాష్ లు వేదమంత్రాలతో శివునికి పాలతోపంచామృతంతో అభిషేకాలు చేశారు.రెండవ బుధవారం కార్తీక పౌర్ణమి సదర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలునిర్వహించారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాల్లో కార్తీకశోభసంతరించుకుంది. కార్తీక మాసం మొదలు పౌర్ణమి వరకు 15 రోజులుగా దిగ్విజయంగా ఆకాశ దీపాన్ని వెలిగిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కార్తీక పౌర్ణమి తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. దీంతో శివాలయాలలో భారీ ఎత్తున క్యూలైన్లలో భక్తులు వేచి ఉన్నారు. ఆలయ ప్రాంగణంలోభక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండాఅన్నిఏర్పాట్లుచేశారు. స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు,మాజీ ఎంపీటీసీవాణి శ్రీనివాస్, చింత సత్యనారాయణ,బచ్చు నాగేశ్వరరావు, మహాదేవ్ డిమార్ట్ యజమాన్యం శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది రవీందర్( బుల్లెట్), కిరణ్, సూర్య ప్రతినిధి సింగరం నాగేంద్రప్రసాద్ స్వర్ణలత,సలుగు శ్రీనాథ్, తదితరులు ఉన్నారు.



## శివనామస్మరణతో మారుమోగిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం





దేవరుప్పుల నవంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య): కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి (ఉప్పుల మల్లన్న) దేవాలయంతో పాటు మండలంలోని అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి, శివలింగానికి అభిషేకాలు జరిపి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రాధాన్యతను పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ అర్చకులు పెద్దాపురం వెంకటేశ్వర శర్మ ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## జనరిక్ మందుల షాపులను ప్రారంభించిన ఎస్సై



తరిగొప్పుల నవంబర్ 5. మేజర్ న్యూస్ సూర్య : జనరిక్ ఔషదాలు ఆరోగ్య సంరక్షణలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తరిగొప్పుల ఎస్సై గుగులోతు శ్రీదేవి తెలిపారు మండల కేంద్రంలో బుధవారం రోజున మండల కేంద్రంలో ప్రధానమంత్రి భారతీయ జనరిక్ ఔషధ కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. జనరిక్ మందులు భద్రతమైన సమర్ధవంతమైన తక్కువ ఖర్చుతో లభించే బ్రాండెడ్ ఔషదాల ప్రత్యామ్నాయంగా అందుబాటులో ఉంటాయన్నారు. జనరిక్ ఔషధాల ధర సుమారుగా 80 నుంచి 90 శాతం తక్కువగా ఉంటుందని, ప్రపంచ ఆరోగ్య సంరక్షణలో జనరిక్ ఔషధం ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. దేశంలో సన్ ఫార్మా, సిప్లా డాక్టర్ రెడ్డిస్ భారతీయ కంపెనీలు ప్రపంచ వ్యాప్తంగా జనరిక్ ఔషదాలను తయారు చేస్తున్నాయని తెలిపారు. ప్రజలందరు జనరిక్ మందుల షాపులో ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా పురాతన శివాలయాలలో ప్రత్యేక పూజలు





ఆత్మకూరు నవంబరు 05, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు ,కటాక్షపూర్, నీరుకుళ్ళ, పెద్దాపురం ,అక్కంపేట, గూడెప్పాడు, అగ్రంపహాడ్ వివిధ గ్రామాలలో గల పురాతన శివాలయాల్లో రామలింగేశ్వర స్వామి ఆలయంలో మరియు రామాలయంలో గోపాలస్వామి ఆలయాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీకదీపం మహోత్సవం మరియు సామూహిక సత్యనారాయణ వ్రతములు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . మహిళలు భక్తి ప్రపత్తులతో దీపారాధనలో దీపాలతో దీపాల కాంతులతో కార్తీకదీప మహోత్సవం లో పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ కోసం పోరాడాలి

### – బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



వరంగల్ టౌన్, నవంబర్ 5, మేజర్ న్యూస్ సూర్య, : నిరంకుశ రాచరిక పాలన, ఎట్టి చాకిరికి వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం వీరోచితంగా పోరాడిన నల్ల నర్సింహుల చరిత్ర సువర్ణాక్షరాలతో లిఖించ తగినదని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. వరంగల్ కొత్తవాడ అమరవీరుల స్తూపం వద్ద నల్ల నర్సింహులు 32వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ జనగామ తాలూకా కడివెండిలో నిరుపేద చేనేత కుటుంబంలో పుట్టిన నర్సింహులు విసునూరు రామచంద్రారెడ్డి దొరల దౌర్జన్యాలు సహించలేక కూలి నాలీల కూడదీసి వారిని సంఘటితం చేసి సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి దొరల గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచాడన్నారు. అనేక సార్లు అరెస్టై చిత్రహింసల పాలైన ఉరిశిక్ష విధించిన మొక్కవోని ధైర్యంతో పోరాడి తెలంగాణ టైగర్ గా ప్రపంచ ప్రసిద్ధిగాంచాడన్నారు. ధైర్య సాహసాలతో ఆయన చేసిన పోరాటం భావితరాలకు స్ఫూర్తిగా ఉంటుందని , ఆ స్ఫూర్తితో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ప్రజలు రాజ్యాధికారంలో విద్యా ఉద్యోగ రంగాన్నింటిలో మేమెంతో మాకంతా నినాదంతో న్యాయమైన వాటా కోసం పోరాడడమే వారికి నిజమైన నివాళులు కాగలవన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దామెర సర్వేశం, పిట్ట రాములు, ఆడేపు రవి, రాజేశం, శ్రీనివాస్, రమేష్, మండల శంకర్ ,దానం రాజయ్య, కూచన రవి, తాటిపాముల నర్సయ్య,గోనె బిక్షపతి, సామల బిక్షపతి, బస్వరాజు మల్లేశం, కలకోట యోగానందం, గుల్లేపల్లి రవీందర్, బుదారపు సదానందం, సందెల దామోదర్ ,పెండెం మల్లికార్జున్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని పరామర్శించిన బచ్చన్నపేట నాయకులు



బచ్చన్నపేట నవంబర్ 5 మేజర్ న్యూస్( సూర్య) తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి ,తన్నీరు సత్యనారాయణ రావు స్వర్గస్తులైనందున వారి చిత్రపటానికి పూలమాలవేసి హరీష్ రావుని పరామర్శించిన జనగామ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, బచ్చన్నపేట మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, అలింపూర్ మాజీ సర్పంచ్ నరెడ్ల బల్ రెడ్డి ,పార్టీ సీనియర్ నాయకులు మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి,డైరెక్టర్లు కానుగంటి బాలచందర్, వేముల లక్ష్మణ్ గౌడ్, బచ్చన్నపేట పార్టీ పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, పార్టీ నాయకులు జూకంటి కిష్టయ్య, మన్ సన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శాకంపల్లి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది..

## హడుప్సా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆదిరెడ్డి



భీమదేవరపల్లి, నవంబర్ 05(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా అన్ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (హడుప్సా) జిల్లా ఉపాధ్యక్షుడిగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన ఎస్ఆర్కే స్కూల్ చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హనుమకొండలో జరిగిన హడుప్సా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఆయనను జిల్లా ఉపాధ్యక్ష పదవికి ఎంపిక చేసినట్లు హడుప్సా అధికారికంగా ప్రకటించింది. ఆదిరెడ్డి గతంలో ఉమ్మడి కరీంనగర్ ట్రస్మ మీడియా ఇంచార్జిగా, హడుప్సా జిల్లా ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర ట్రస్మ ఉపాధ్యక్షుడిగా, 15 సంవత్సరాలుగా భీమదేవరపల్లి మండల అధ్యక్షుడిగా ఉండి విద్యా రంగానికి విశేష సేవలు అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేట్ పాఠశాలలకు నాణ్యమైన విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, డిజిటల్ ఎడ్యుకేషన్ విస్తరణలో చేసిన ఆయన కృషికి జిల్లా వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆదిరెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత పాఠశాలల అభివృద్ధికి, ప్రైవేట్ పాఠశాలలకు ఎదుర్కొంటున్న సమస్యలకు సమాధానాలు కల్పించేందుకు కట్టుబడి పనిచేస్తానని హడుప్సా కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తానని స్పష్టం చేశారు

## కాంగ్రెస్ కు జూబ్లీహిల్స్ ఎన్నికలపై ఉన్న శ్రద్ధ పంట నష్టం జరిగిన రైతులపై లేదా..

### – బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి



దేవరుప్పుల నవంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వానికి, నాయకులకు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంపై ఉన్న శ్రద్ధ మొంథా తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులపై లేదా అని బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి మండిపడ్డారు. 6 గ్యారంటీల హామీలతో ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పంట నష్టం జరిగిన రైతులను పరామర్శించడానికి సమయం లేదా అని అన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు కూడా సంతోషంగా లేదని రైతుల బాగోగులు చూసుకోలేని ఏ ప్రభుత్వం బాగుండదని రైతులకు అన్యాయం చేయొద్దని వెంటనే పంట నష్టం జరిగిన రైతులను పరామర్శించి నష్టపరిహారం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు.

## పదవ తరగతి అమ్మాయి ఆత్మహత్య యత్నం బాద్యులను శిక్షించాలి

### – తుడుం దెబ్బ డిమాండ్



కొత్తగూడ నవంబర్ 05 ( మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ జిల్లా ముత్యాలమ్మ గూడెం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదుకుంటున్న గిరిజన అమ్మాయి గత నెల 31వతేదీనఆత్మహత్యయత్నానికి పాల్పడిన అమ్మాయి నీ గుట్టు చప్పుడు కాకుండా అమ్మాయి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా ఎం జి ఎం హాస్పటల్ వరంగల్ లో చేర్పించారు ప్రస్తుతం చావు బ్రతుకుల మధ్య చికిత్స పొందుతుంది.ప్రధాన ఉపాధ్యాయురాలు పరివేక్షణ నిర్లక్ష్యం వాళ్లనే అమ్మాయి ఆత్మ హత్యకు పాల్పడిందని వెంటనే ఐటిడిఏపిఓ స్పందించి విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి– తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమం లో సువర్ణ పాక వెంకట రత్నం తుడుం దెబ్బ మహా–బాద్ జిల్లా అధ్యక్షులు,తుడుం దెబ్బ కొత్తగూడ గంగారాం మండలాల అధ్యక్షులు సందీప్ , వెంకన్న, రవి డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇండ్లు

### – మహిళా కాంగ్రెస్ నాయకురాలుప్రమీల



కురవి నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గూడులేని పేదలకు లబ్ధి జరుగుతుందని మహిళా కాంగ్రెస్ నాయకురాలు డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ సతీమణి ప్రమీల అన్నారు . బుధవారం కురవి మండలం కొత్తూరు సి గ్రామానికి చెందిన కోంపెల్లి పూలమ్మ మల్లయ్య గౌడ్ ల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు..ఈ కార్యక్రమం లో కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్. మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్. బండి శ్రీను.గుండ్రాతిమడుగు సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి.కురవి వీరభద్రస్వామి ఆలయ చైర్మన్ కోర్ని రవీందర్ రెడ్డి. డాక్టర్ దరావత్ వీరన్న. ధర్మకర్త గడీల బిక్షపతి.యూత్ ఉఫాధ్యక్షులు దయ్యాల శ్రీధర్ గౌడ్. మణి.మలిశెట్టి వేణు పగడాల క్రిష్ణారెడ్డి. చిప్పరపల్లి వెంకన్న. రాయభాపు వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

### – ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

### – కాట్రపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఐ సత్యనారాయణ





కేసముద్రం,నవంబర్ 5: కేసముద్రం మునిసిపాలిటీ తోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ సందర్భంగా తెల్లవారు జాము నుండే కేసముద్రం స్టేషన్ లోని శ్రీ సీతారామ స్వామి మందిరం, కాట్రపల్లి గ్రామంలోని శివాలయం, వివిధ గ్రామాలలోని శివాలయాలలో భక్తులు భక్తి శ్రద్ధలతో కార్తీకదీపాలు వెలిగించి, ముక్కంటికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. కాట్రపల్లి గ్రామంలోని శివాలయంలో నిర్వహించిన కార్తీక పౌర్ణమి వేడుకలకు కేసముద్రం సీఐ సత్యనారాయణ హాజరై శివయ్యకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామానికి చెందిన మాజీ టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్ సైతం వేడుకలలో పాల్గొని అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని అమీనాపురం లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం సాయంత్రం దేవాలయం ప్రాంగణంలో ఆకాశ దీప పూజ అనంతరం కన్నుల పండువగా దీపోత్సవం నిర్వహించారు.

## కార్తీక మాస శోభను సంతరించుకున్న

# కొడవటూరు సిద్దేశ్వర స్వామి ఆలయం



బచ్చన్నపేట నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) శివ కేశవుకు ప్రీతి పాత్రమైన మాసం కార్తీక మాసం గత నెల బుధవారం నుంచి ప్రారంభం అయిందని ప్రధాన అర్చకులు ఓం నమశివాయ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశిష్టమైన కార్తీక మాసంలో దీపారాధన చేయడం ద్వారా సర్వ పాపాలు హరించుకుపోతాయని ప్రజల నమ్మకం. సూర్యోదయానికి ముందే స్థానం చేసి శివకేశవ పూజలు చేసిన వారికి విశిష్టమైన పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం. హిందూ సాంప్రదాయంలో కార్తీక మాసం అత్యంత పవిత్రమైన కాలంగా పరిగణించబడుతుంది. న కార్తీక నమో మాసః, న దేవం కేశవాత్పరం,న చ వేద సమం శాస్త్రం, న తీర్థం గంగాయాస్తమమ్ అని స్కంద పురాణం లో పేర్కొనబడింది అని తెలియజేశారు. కార్తీక మాసానికి సమానమైన నెల లేదు, శివకేశవులు కి సమానమైన దేవుడు లేదు, వేదాలకు సమానమైన శాస్త్రం లేదు, గంగకు సమానమైన తీర్థం లేదు అని అర్థం. ఈ మాసం శివకేశవులిద్దరికీ ప్రీతికర మైన కాలంగా ఉండటంతో, భక్తులు శివాలయాలు, విష్ణు ఆలయాలను దర్శించడానికి, దీపాలు వెలిగించడానికి, వ్రతాలు ఆచరించడానికి ముందుంటారు. కార్తీక మాసం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే సమయం. ఈ కాలంలో శివుడు, కేశవుడు ఇద్దరినీ పూజించడం ద్వారా జన్మజన్మాంతర పాపాలు నశిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. భక్తులు తెల్లవారుజామున పుణ్య స్నానం చేయడం, దీపారాధన, రుద్రాభిషేకం, తులసి పూజ, విష్ణు సహస్రనామ పారాయణం వంటి ఆచారాలను పాటిస్తారు. కార్తీక దీపం వెలిగించడం అత్యంత పుణ్యప్రదమని పండితులు సూచిస్తున్నారు. ఈ నెలలో ఉపవాసం, ధ్యానం, భజనల ద్వారా ఆత్మశుద్ధి సాధించవచ్చని విశ్వాసం ఉంది. కార్తీక మాసంలో పూజలు, దానాలు, ఉపవాసాలు చేయడం ద్వారా భక్తుడికి అఖండ పుణ్యం లభిస్తుందని నమ్మకం. ఈ నెలలో గంగా స్నానం, అన్నదానం, వస్త్రదానం, గోదానం వంటివి శివకేశవు ల కృపను పొందడానికి మార్గంగా పరిగణించబడ తాయి. ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి, తులసి కోట వద్ద దీపారాధన చేయడం భక్తి శ్రద్ధకు సూచిక. ఈ పవిత్ర మాసంలో ప్రతి భక్తుడు తన ఆత్మను దేవుని సన్నిధిలో లయపరచుకునే అవకాశం కలుగుతుంది. అందుకే కార్తీకం భక్తి, శాంతి, పుణ్యానికి ప్రతీకగా నిలిచే ఆధ్యాత్మిక యాత్రగా భావించబడుతోంది. ఆలయం వద్ద భక్తులకు అసౌకర్యం కలగకుండా బచ్చన్నపేట ఎస్సై ఎస్కే హామీద్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందితోపాటు చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు గ్రామ యువత పాల్గొన్నారు.



# అక్రమ కేసులు ఎత్తివేయాలి

జనగామ టౌన్ నవంబర్5 మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లాలో ఇటీవల కురిసిన తుఫాన్ కారణంగా రహదారులు ధ్వంసం కావడంతో తక్షణమే బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఉద్యమకారులపై కేసులు పెట్టారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. రిమాండ్ కు తరలించిన ఉద్యమకారులను వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్ లో రిమాండ్ ఖైదీలుగా ఉన్న ఉద్యమకారులను పరామర్శించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత అసెంబ్లీలో రహదారిలో గతంలో కోతకు గురైన బ్రిడ్జీలను త్వరితగతిన



నిర్మాణం చేపట్టాలని సంబంధిత శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నిస్తే త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఆ హామీ శూన్యంగా మారిందని పేర్కొన్నారు. తుఫాన్ కారణంగా ప్రజలకు ఇబ్బంది ఏర్పడుతుందని ఉద్యమకారులు వెంటనే చీటకోడూర్ గానుపహాడ్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని కలెక్టరేట్ ఎదుట మంత్రుల ఫోటో పెట్టి నిరసన తెలిపి ప్రశ్నిస్తే అక్రమ అరెస్టు చేసి ప్రజలను రిమాండ్ కు తరలించారని, ఇదేనా ప్రజా పాలన అంటే ప్రజల సమస్యల కోసం పోరాడితే జైల్లో వేయడమేనా ప్రజా పాలన అని ఆరోపించారు. ఇప్పటికైనా అరెస్టు చేసిన ఉద్యమకారులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అండర్ 19 లో గోల్డ్ మెడల్ సాధించిన ఆదిత్య

భీమదేవరపల్లి, నవంబర్ 05(మేజర్ న్యూస్ సూర్య): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన క్రీడా పోటీల్లో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల ఆదిత్య అద్భుత ప్రతిభ కనబరిచాడు.



అండర్%-%19 విభాగంలో ఇటీవల హనుమకొండ ‘లోని జేఎన్ఎస్ మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి 400 మీటర్ల రన్నింగ్ హడిల్స్ పోటీల్లో ఘనవిజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. బుధవారం హైదరాబాద్‌లోనీ జింఖానా గ్రౌండ్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి అర్హత సాధించాడు. ప్రస్తుతం ఆదిత్య ఏకేవీఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం (ఎంపీసీ) చదువుతున్నాడు. చిన్నప్పటి నుంచే క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తూ పలు పోటీల్లో విజయం సాధించి ఇప్పటికే పలు అవార్డులు సొంతం చేసుకున్నాడు. క్రీడాకారుడి ప్రతిభను మెచ్చుకుంటూ హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, కళాశాల యాజమాన్యం, కరస్పాండెంట్ సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్, అధ్యాపక బృందం, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## తన్నీరు హరీష్ రావుని పరమర్శించిన కొమురవెల్లి మాజీ చైర్మన్



లింగాలఘణపురం నవంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు స్వర్గస్తులైనందున వారి చిత్రపటానికి పూలమాల వేసి హరీష్ రావు ని పరమర్శించిన కొమరవెల్లి మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆధ్వర్యంలో నల్ల నరసింహులు వర్ధంతి



దేవరుప్పుల నవంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కడవెండిలో దొడ్డి కొమురయ్య స్మారక భవనంలో తెంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు 32వ వర్ధంతి సభకు బుధవారం మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర అధికార ప్రతినిధి ఆవుల వెంకట్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్ రావు నేత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ప్రసంగికులు మాట్లాడుతూ ఇచ్చినటువంటి మార్గంలో మనం ప్రయాణం చేస్తూ బీసీలను చైతన్యం చేయగలిగినప్పుడే మనం ఆశించిన ఆశించినటువంటి రాజ్యాధికారం సిద్ధిస్తది అనేటువంటి విషయాన్ని తెలియజేస్తున్నాను అని అన్నారు. ఒకటి రెండు ఇద్దరు ముగ్గురు నాయకులు కలవడం వల్ల ఒకరిద్దరు ముగ్గురు మాట్లాడుకుని ఏదో చేయడం వల్ల బీసీ సమాజం చైతన్యం కాదని కాబట్టి మరొక సాంస్కృతిక పోరాటము జరగాల్సిన అవసరం తెలంగాణలో ఉంది .అది ఈ నల్ల నరసింహులు వర్ధంతిగా సందర్భంగా మనం ఇక్కడ నిర్ణయించుకొని పోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మన ఆలోచన సాధన సమితికి అంకితం చేసుకునే విధంగా మేము ప్రయత్నం చేస్తామని వచ్చే సంవత్సరం బ్రహ్మాండమైనటువంటి చరిత్రగా ప్రపంచంలో ఎవరికీ లేనట్టుగా నల్ల నరసింహులు చరిత్ర ఉందని నల్ల నరసింహులు కేవలం పద్మశాలి వారు కాదని ఒక ఉద్యమ జ్వాల అని అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా ఆయన పోరాటం సాగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల నరసింహులు వారసురాలు అరుణ, ప్రొఫెసర్లు పన్నీరు రమేష్, వడ్డానం శ్రీనివాస్, డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి, లయన్స్ క్లబ్ ప్రతినిధి కన్న పరుశరాములు, దొర్నం వెంతటేశ్వర్లు, బిక్షపతి, సోమయ్య, మల్లన్న, కళాకారుడు ప్రభాకర్, బిట్ల రామచొక్కం్డ, సోమయ్య, రవీందర్, మురళి, శ్రీనివాస్, పాల్గొన్నారు.